కరీంనగర్ వార్త

బుధవారం 4, జనవరి 2023 | 16 పేజీలు

## కంటి వెలుగు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్



2లో...




## అభివృద్ధి పనులలో నిర్లక్ష్యం

# నిర్లక్ష్యం

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం,మంత్రి కేటీఆర్ పురపాలక సంఘాలలో పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేసి ప్రజల మన్ననలు పొందాలని ప్రతి సమావేశంలో పదేపదే చెప్పుతున్న విషయం అందరికి తెలిసిందే. కాని జగిత్యాల పురపాలక సంఘంలో మాత్రం గత మూడు సంవత్సరాల నుండి ప్రతిపక్ష పార్టీల వార్డులలో అభివృద్ధి పనులు చేయడం లేదని సోమవారం ఎనిమిది వార్డులకు చెందిన కాంగ్రెస్ కౌన్సిలర్లు జగిత్యాల కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణిలో జగిత్యాల కలెక్టర్ జి రవికి వినతి పత్రం అందజేశారు. పట్టణంలో 48 వార్డులు ఉండగా బిఆర్ఎస్ పార్టీ అధిక స్థానాలు గెలిచి చైర్మన్ పీఠం కైవసం చేసుకోగా చైర్‌పర్సన్ భోగ శ్రావణిప్రవీణ్ భాధ్యతలు చేపట్టారు.

2వ పేజీలో...

- ప్రతిపక్ష పార్టీల వార్డులలో అభివృద్ధి శూన్యం
- ఎనిమిది వార్డులు అభివృద్ధికి నోచుకోని వైనం
- మూడు ఏళ్లనుండి నుండి అధికారులకు సమాచారం ఇచ్చిన ఫలితం శూన్యం
- ఇలాంటి వివక్ష సరికాదని కౌన్సిలర్ల ఆగ్రహం
- జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ కౌన్సిలర్లు

## డబుల్ ఆనందం

# ఆవిరి




2 లో..

- ఆటో కిరాయిలకే నెల జీతం ఖర్చులు..



**సిరిసిల్ల, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బెడ్‌రూం ఇండ్లు, ప్రతి పేదవానికి ఒక ఇల్లు ఉండాలన్నదే కేసీఆర్ కల. దాని ప్రతిరూపమే సిరిసిల్ల పట్టణంలో డబుల్ బెడ్‌రూం ఇండ్లు నిర్మాణాలు జరిగినాయి. ఇల్లు వచ్చిన ఆనందం ఒక వైపు...ఆటో కిరాయిలే వారికి తలకు మించిన భారం అవుతున్నాయి.



2లో...

## సింగరేణి ఆల్టైం రికార్డ్‌గా డిసెంబర్ ఒక్క నెలలో

# 67.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** సింగరేణి సంస్థ 2022 డిసెంబర్ నెలలో తన చరిత్రలోనే అత్యధిక నెలవారీ ఉత్పత్తిగా 67.2లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించింది. ఇది గత ఏడాది డిసెంబర్ నెలలో సాధించిన దాని కన్నా 19శాతం అధికమని, అలాగే సగటున ఒక రోజుకు 2.18వేల టన్నుల బొగ్గు రవాణా జరిపి మరో ఆల్టైం రికార్డును నెలకొల్పిందని, ఇదే ఒరవడితో మిగిలి మూడు నెలల కాలంలో ఉత్పత్తి, రవాణా సాధించాలని సిఅండ్ఎండి ఎన్.శ్రీధర్ కార్మికులకు పిలుపునిచ్చారు.

## పోలీసులు అంకితభావంతో, జవాబుదారితనంతో

# విధులు నిర్వర్తించాలి

**- జిల్లా ఎస్పి సింధూశర్మ**

**మల్లాపూర్ - ప్రభాతవార్త :** పోలీసులు అంకితభావంతో, జవాబుదారితనంతో విధులు నిర్వర్తించాలని జగిత్యాల జిల్లా ఎస్పి సింధూశర్మ తెలిపారు. మంగళవారం జిల్లా ఎస్పి సింధూశర్మ ఐపిఎస్ వార్షిక తనిఖీల్లో మంగళవారం మల్లాపూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను సందర్శించి స్టేషన్ నిర్వహణ, రికార్డుల నిర్వహణను పరిశీలించారు.



2 లో..

# అభివృద్ధి పనులలో వివక్ష

మొదటి పేజీ తరువాయి...

కాగా అభివృద్ధి పనులలో భాగంగా పట్టణానికి నవంబర్, 22,2022లో ప్రొసిడింగ్ నెం ఇ1YZ/307/2018/టియుఎఫ్ఐడిసి నిధులు, 10.84 కోట్ల రూపాయలు తెలంగాణ అర్బన్ ఫైనాన్స్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చరల్ డెవలప్ మెంట్ కార్పోరేషన్ నిధులను వివిధ వార్డులలో 125 అభివృద్ధి పనుల నిమిత్తం కేటాయించారు. కాని జగిత్యాల చాలా వెనుకబడిన ప్రాంతాలు,ఎస్టీ వార్డులు,మైనార్టీ వార్డులైన, ఖిలగడ్డ,గాంధీనగర్, జెండా మహిళ, గంజినాల, బీసిలు ఉన్న వార్డులు ఎనిమిది వార్డులైన 12, 13, 22, 30, 31,35,42,మరియు 46 వార్డులలో ఈ వార్డులు ప్రతి పక్షపార్టీ కాంగ్రెస్ కౌన్సిలర్లు గెలిచిన వార్డులు కాబట్టి అభివృద్ధికి నిధులు కేటాయించడం లేదు,ఎలాంటి అభివృద్ధి పనులు ప్రారంభించడం లేదని ఆయా వార్డుల ప్రజలు వాపోతున్నారు. కాగా ఆయా వార్డుల కౌన్సిలర్లు అనేక మార్లు మున్సిపల్ అధికారులకు వార్డులలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించండి అని తెలిపినా ఇప్పటికి ఒక్క రూపాయి కూడ కేటాయించలేదని కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ ఎనిమిది వార్డులలో అభివృద్ధి పనులు చేపట్టుటకు జనరల్ ఫండ్స్ లేదా పట్టణ ప్రగతి నిదుల నుండి గాని ఇతర స్కీముల నుండి గాని ఎలాంటి నిధులు లేనందున ఆయా వార్డులలో కొన్ని నెలల నుండి అభివృద్ధి పనులు జరుగక పోవడంతో రోడ్లు, మురికి కాలువలు సక్రమంగా లేకపోవడంతో పాటు జనాభా పెరగడం పట్టణ చివరి ప్రాంతాలలో ఎలాంటి అభివృద్ధి లేక పోవడంతో ప్రజల నుండి తీవ్ర విమర్షలు వస్తున్నాయని ఆయా ప్రతిపక్ష వార్డుల కౌన్సిలర్లు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా గత మూడు సంవత్సరాల నుండి టియుఎఫ్ఐడిసి ప్రతిపాదించిన నిధులు కేటాయించిన వార్డులలో కోట్ల రూపాయలతోని అభివృద్ధి చేయడం జరిగిందని మేము ఏ పాపం చేశామని మాకు ఈ నిధులు కేటాయించక పోవడం ఎమిటని ఆయా వార్డ ప్రతిపక్ష పార్టీల కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా గత మూడు సంవత్సరాలలో ఏఏ వార్డుకు ఎంత డబ్బులు కేటాయింపులు చేసినారో సంబందిత అధికారులు విచారణ తెలియాలని కౌన్సిలర్లు పేర్కొంటున్నారు. మున్సిపల్ ప్రమాణ స్వీకారం రోజున జగిత్యాల పట్టణ అభివృద్ధినీ పార్టీలకు అతీతంగా పారదర్శకంగా చేస్తామని ప్రమాణం చేసి అనేక సమావేశాలలో ఉపన్యాసాలు ఇచ్చి కార్యచరణలో మాత్రం శూన్యంగా ఉండడం ఎంతవరకు సమంజసమని వాపోతున్నారు. అంతే కాకుండా గత కౌన్సిల్ 14వ ఫైనాన్స్ నుండి ముఖ్యమైన అభివృద్ధి పనులకు కేటాయించి,తెలంగాణ ప్రభుత్వం ఆమోదం తీసుకున్న తరువాత అప్పటి పనులను టెండర్ పెట్టకుండా నూతనంగా వచ్చిన పాలకవర్గం అట్టి పనులను రద్దు చేసి అట్టి నిధులకు వారికి అనుకులమైన వార్డులకు కేటాయింపులు చేసుకోని ఇంత పక్షపాత ధోరణి వహించడం సరికాదని కౌన్సిలర్లు ఆవేదని వ్యక్తం చేసినారు.ఇప్పటికైన సంబందిత అధికారులు స్పందించి ఎంతో కాలం నుండి అభివృద్ధి పనులలో వెనుకబడియున్న 12, 13, 22, 30,31, 35,42,46 వార్డు ప్రజల అభివృద్ధిని దృష్టిలో పెట్టుకొని టియుఎఫ్ఐడిసి నిధులు, పట్టణ ప్రగతి నిధులు ,15వ ఫైనాన్స్ నిధులు,ఇతర స్కీముల ద్వారా మంజూరు కాబోయే నిధులను ఈ వార్డులకు కేటాయించి అభివృద్ధికి సహకరించాలని, ప్రజల వద్ద నుండి వచ్చే విమర్శలు నుండి మమ్ములను కాపాడాలని ఆయా వార్డుల కౌన్సిలర్లు కోరుతున్నారు.




**టిఆర్ఎస్ కౌన్సిలర్లకే ఎక్కువ నిధుల కేటాయింపు**



**కల్లెపెల్లి దుర్గయ్య**
**కాంగ్రెస్ పార్టీ మున్సిపల్ కౌన్సిల్ ఫ్లోర్ లీడర్**

జగిత్యాల మున్సిపల్‌లో 48 వార్డులుండగా పాలకవర్గం పక్షపాత వైఖరీతో టిఆర్ఎస్ కౌన్సిల్ వార్డులకే ఎక్కువ నిధులు కేటాయిస్తున్నారని, అప్పు తెచ్చిన టియుఎఫ్ఐడిసి నిధులు టిఆర్ఎస్ కౌన్సిలర్ వార్డులలో 25 నుంచి 35 లక్షల వరకు అభివృద్ధికి నిధులు కేటాయిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ 2 ఎస్సీ వార్డులు,3 మైనార్టీ వార్డులు, ఒకటి బీసి వార్డు మొత్తం 6 వార్డులలో ఈ నిధుల నుంచి ఒక్క రూపాయి కేటాయించడం లేదని ఇప్పటి వరకు ఇతర నిధుల నుండి మూడు సంవత్సరాలలో 15 లక్షల వరకు మాత్రమే నిధులు కేటాయించారని,పట్టణంలో చివరి వార్డులు కాబట్టి ప్రజల నుండి తీవ్ర వ్యతిరేకత వస్తుందని ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు,సంబంధిత అధికారులు గుర్తించి కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ వార్డుల అభివృద్ధికై నిధులు కేటాయించాలని పేర్కొన్నారు.

**ప్రతి వార్డులో అభివృద్ది పనుల చేపడుతున్నాం.**
**డా.సంజయ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే**



జగిత్యాల పట్టణంలోని 48 వార్డులలో ఎలాంటి వివక్షత లేకుండా అభివృద్ధి పనులు చేయడం జరుగుతుందని 12, 13, 22, 30, 31, 35, 42, 46 వార్డులలో అనేక నిర్మాణాలు చేపట్టామని కౌన్సిలర్ దుర్గయ్య వార్డునుండి మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మన్సూర్, వార్డులలో డ్రైనేజి నిర్మాణాలు జమ మసీద్, తీన్‌ఖనీ,రోడ్ల అబివృద్ధి,కండ్లపల్లి చెరువు ప్రాంతంలో రోడ్డు డ్రైనేజిల నిర్మాణాలను చేపట్టామని పియుఎప్ఐడిసి నిధులలో కొంత కేటాయించామని,త్వరలో వచ్చే నిధులలో ఈ వార్డులకు ఎక్కువగా కేటాయించి నిర్మాణాలు చేపడుతామన్నారు.

## పోలీసులు అంకితభావంతో, జవాబుదారితనంతో విధులు నిర్వర్తించాలి

మొదటి పేజీ తరువాయి...

విధుల్లో భాగంగా పోలీసులు మెయింటెన్ చేసే రిసెప్షన్, జీడి ఎంట్రీ తదితర ప్రతి రికార్డును క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో అమలు చేస్తున్న ఫంక్షన్ వర్టీకాల్స్, కోర్ట్ డ్యూటీ, రిసెప్షన్, బ్లూ కోల్ట్/పెట్రోల్ మొబైల్, క్రైమ్ టీమ్స్, టెక్ టీమ్స్ పనితీరును పరిశీలించారు. ఈ మేరకు ఎస్పి సింధూశర్మ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ, పెట్రోలింగ్, విజుబల్ పోలీసింగ్‌లను పెంచాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్థులు, సస్పెక్ట్‌లు, రౌడీషీటర్‌లపై నిఘాను పెంచాలన్నారు. చట్ట వ్యతిరేక కార్యకాలపాలకు ఎవరైనా చేపడుతుంటే సమాచారం అందించిన వెంటనే చర్యలు చేపడుతామని, సైబర్ నేరాల విషయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.శాంతిభద్రతల పరిరక్షణ, మహిళ సమస్యల పరిష్కారం ప్రాధాన్యతగా విధులుండాలని ఆదేశించారు. స్టేషన్‌లోని సిబ్బందితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి ఏమైనా సమస్యలుంటే తన దృష్టికి తీసుకరావాలన్నారు. ఏదైనా నేరం జరిగినప్పుడు సరైన సమాచారాన్ని అధునికతను ఉపయోగించి నేరస్థులను గుర్తించి వారికి కోర్టుల ద్వారా శిక్ష పడేలా చేసి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. అనంతరం స్టేషన్ ఆవరణలో ఎస్పి సింధూశర్మ ఆధికారులతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి డిఎస్పి రవీంధర్‌రెడ్డి, మెట్‌పల్లి సిఐ లక్ష్మినారాయ, ఎస్సై నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.



## కంటి వెలుగు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి కొప్పుల ఈశ్వర్

మొదటి పేజీ తరువాయి...

**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** నూతన ఐడివోసిలో వీడియో కాన్పరెన్స్ లో హాల్లో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా వీడియో కాన్పరెన్స్ లో మాట్లాడుతున్న సంక్షేమ శాఖ మంత్రులు కొప్పుల ఈశ్వర్,జిల్లా కలెక్టర్ జి.రవి ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జెడ్పి చైర్మన్ దావ వసంత అదనపు కలెక్టర్ మంద మకరంద్,జెడ్పి వైస్ చైర్మన్ హరికిరణ్‌రావు,మున్సిపల్ వివిధ శాఖ అధికారులు ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# డబుల్ ఆనందం ఆవిరి

మొదటి పేజీ తరువాయి...

పట్టణంలో వార్డులలో అర్హులైన వారిని గుర్తించి డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేసినారు. మండేపల్లిలో 1260 డబుల్ బెడ్‌రూం ఇల్లు నిర్మించారు. సిరిసిల్ల మున్సిపల్‌లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో ఇచ్చారు. ఒక విడతలో 400 ఇండ్లను లబ్ధిదారులకు ఇలా మూడు విడతల వారీగా 1200 మంది అరుహ్లలను ఎంపిక చేసి ఇచ్చారు. 800 మందికి ఇండ్ల పట్టాలు పంపిణీ చేశారు. మిగిలిన 400 మందికి త్వరలో ఇస్తామని అధికారులు తెలిపారు. రగుడులో 72, పెద్దూరులో 516, సిరిసిల్ల పట్టణం శాంతినగర్‌లో 204 డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇంకా పంపిణీ చేయాల్సి ఉంది.

**రెక్కాడితేగానీ డొక్కాడని పేదలే వీళ్లు..:** పట్టణంలో ఏదో ఒకచోట ప్రతిరోజు కూలీకి వెళ్లే నిరుపేదలే. పని ఉంటేనే పూట గడిచే పేదలకు డబుల్ బెడ్‌రూం ఇండ్లు వచ్చిన ఆనందం అంతలోనే ఆవిరి అయింది. ప్రతిరోజు కౌన్సిలర్ల చుట్టూ ఇల్లు రాలేదని తిరిగారు. ఆఫీసుల చుట్టూ ప్రతిరోజు తిరుగుతూ అధికారులను వేడుకున్నారు. వీరి పిల్లలు సిరిసిల్లలోని చదువులు కొనసాగిస్తున్నారు. మండేపల్లి నుండి సిరిసిల్లకు రావాలంటే ఒక్కొక్కరికి రూ.30 రూపాయలు ఆటోలు చార్జీలు తీసుకుంటున్నారు. ఒక్కరికి రూ.60 రూపాయలు ప్రతిరోజు ఖర్చు అవుతున్నాయి. ఎండీ ఖలీల్ అనే వ్యక్తి జోమాటోలో డెలివరీ బాయ్‌గా పనిచేస్తున్నాడు. అతనికి నెల అంత కష్టపడితే రూ.10000 వేల రూపాయల జీతం వస్తాయి. ఆటో కిరాయిలే తన పిల్లలకు సిరిసిల్లకు వచ్చి పోవడానికి చార్జీలు అవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. కుటుంబం ఖర్చులు పోను ఏమీ మిగులుతలేవని తెలిపారు. కుటుంబంలోని నలుగురు సిరిసిల్లకు వచ్చి వెళ్లాలంటే రూ.240 ప్రతిరోజు ఖర్చు అవుతుంది. ఇలా ఇతడొక్కడి ఆవేదన కాదు అక్కడ నివసించే 80 శాతం ప్రజలు సిరిసిల్లకు ఏదో చోట ఉపాధికోసం పనిచేసే నిరుపేదలే. సిరిసిల్లలో ఇళ్లు కిరాయికి తీసుకొని ఉంటే రూ.2 వేలు నుండి రూ.3 వేల వరకు ఇండ్లు కిరాయిలకు వస్తాయని తెలిపారు. ఇండ్లు వచ్చినా ఆనందం ఇలా ఆటో కిరాయిల రూపంలో ఆవిరి అవుతుందని అందరూ ఆవేదన చెందుతున్నారు.

## సింగరేణి ఆల్టైం రికార్డ్‌గా డిసెంబర్ ఒక్క నెలలో 67.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి

మొదటి పేజీ తరువాయి...

హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి బుధవారం ఆయన సింగరేణి డైరెక్టర్లు ఎస్.చంద్రశేఖర్, ఎన్.బలరాం, డి.సత్యనారాయణ రావు, ఇడి కోల్ మూవ్‌మెంట్ జె.అల్విన్, అడ్వయిజర్ మైనింగ్ డిఎన్.ప్రసాద్, ఫారెస్ట్రీ సురేంద్ర పాండే, జిఎం కో ఆర్డినేషన్ ఎం.సురేష్, జిఎం పిఅండ్‌పి సిహెచ్.నర్సింహ రావు, జిఎం మార్కెటింగ్ కె.సూర్యనారాయణతో కలిసి సింగరేణి వ్యాప్తంగా ఉన్న అన్ని ఏరియాల జిఎంలతో వీడియో కాన్ఫరెన్స్‌ను నిర్వహించారు. ఆర్జీ 1 నుంచి జిఎం కల్వల నారాయణ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. గత 2021 డిసెంబర్ 56.5లోల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించగా, ఈ ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌లో 19శాతం వృద్ధితో 67.3లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించామని అన్నారు. అలాగే గత డిసెంబర్‌లో 37.37 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబి తొలగించగా, ఈ ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్‌లో 24.47శాతం వృద్ధితో 47 మిలియన్ క్యూబిక్ మీటర్ల ఓబిని తొలగించామని తెలిపారు.

## తెలంగాణ అభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

**- ప్రజల సంక్షేమానికి సిఎం కెసిఆర్ కృషి**
**- కేంద్రం తెలంగాణపై వివక్ష - అధికారులు బాధ్యతతో పనిచేయాలి**
**- రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్**



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** తెలంగాణ అభివృద్దే ప్రథమ లక్ష్యంగా సిఎం కెసిఆర్ కృషిచేస్తున్నాడని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని పద్మనాయక మండపంలో జగిత్యాల జిల్లా ప్రజాపరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం జడ్పి చైర్‌పర్సన్ దావ వసంతసురేష్ అధ్యక్షతన జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొన్నారు.ఈ సమావేశంలో పలువురు అధికారులు సంబంధిత శాఖల అభివృద్ధి పనుల గురించి వివరించారు.కాగా మెట్‌పల్లి జెడ్పిటిసి కాటిపెల్లి రాధ మాట్లాడుతూ ప్రభుత్వం జిల్లా పరిషత్ స్పెషల్ గ్రాంట్ కింద మండలానికి 10 లక్షలు అందజేయగా మా మెట్టుపల్లి మండలానికి నిధులు ఇవ్వలేదని,కోరుట్ల ఎమ్మెల్యే దగ్గర వాళ్లకే నిధులు ఇస్తున్నారని తెలిపి ప్లకార్డ్ ప్రదర్శించి సమావేశాన్ని బయ్‌కాట్ చేసి వెళ్లిపోయింది.అలాగే కోరుట్ల మండలం ఐలాపూర్‌లో ప్రభుత్వ పాఠశాలలు నిర్మాణంలో జాప్యం జరుగుతుందని,త్వరగా పూర్తి చేయాలని సభ్యులు పేర్కొన్నారు.అనంతరం జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ విధ్యుత్ శాఖ అధికారులు 250 యూనిట్ల వరకు లాండ్రీషాపులకు,క్షరశాలలకు ప్రభుత్వం ఉచితంగా విద్యుత్ అందజేస్తుండగా విద్యుత్ శాఖ అధికారులు ఆయా షాపుల వారు విద్యుత్ బిల్లులు చెల్లించాలని నోటీసులు పంపి కట్ చేయడం సరికాదన్నారు. సభ్యులు రమేష్ మాట్లాడుతూ రోళ్లవాగు ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసి నీరు నింపి రైతులకు అందజేయాలని,రైతులు వరినారు పోసి నీటి కొరకు ఎదురుచూస్తున్నారని సభ్యులు రమేష్ తెలిపారు.జగిత్యాల అర్బన్ ఎంపిపి రాజేంధర్ మాట్లాడుతూ ప్రభుత్వ మాతాశిశు ఆసుపత్రిలో గర్భిణీలు మృతి చెందడం బాదాకరమని,పొలాస గ్రామానికి చెందిన గర్భిణీ మృతిచెందితే నేనే స్వయానా ఆసుపత్రికి వెళ్లి సూపరిండెంట్ రాములును ఆ సమయంలో డ్యూటీ డాక్టర్ ఎవరనీ అడుగగా,సరియైన సమాధానం ఇవ్వలేదని,ఆసుపత్రిలో నిర్లక్ష్యంగా విధులు నిర్వహించడం జరికాదని పేర్కొన్నారు. అనంతరం జెడ్పి చైర్‌పర్సన్ దావ వసంత మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలానికి ప్రభుత్వం నుండి వచ్చే నిధులు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఐలాపూర్‌లో హైస్కూల్ పాఠశాల నిర్మాణ పనులు జరుగుతున్నాయని,త్వరలో ప్రాథమిక పాఠశాల పనులు ప్రారంభిస్తామన్నారు. అలాగే జిల్లాలో నూతనంగా నిర్మించిన మాతాశిశు ఆసుపత్రిలో గర్భిణీలు మృతిచెందడం బాధాకరమని,ఆసుపత్రిని నమ్ముకొని వచ్చిన వారికి సక్రమమైన వైద్యం అందించాలని,వైద్యులు,సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించవద్దని, ప్రభుత్వం కోట్లు వెచ్చించి రోగులకు వైద్యం అందించాలని,నూతన భవనాలను,వైద్యులను ఏర్పాటు చేస్తుంటే నిర్లక్ష్యంగా వైద్యం చేస్తూ గర్భిణీల ప్రాణాలు తీయడం సరికాదని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఇంకోసారి ఇలాంటి సంఘటనలు జరిగితే మంత్రి అనుమతితో సంబంధిత వ్యక్తులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లా అధికారులు సమన్వయంతో బాధ్యతాయుతంగా పనిచేస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టే సంక్షేమ పథకాలు ప్రజల దరి చేరే విధంగా కృషి చేయాలని పేర్కొన్నారు. అనంతరం మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ రాష్ట్ర అభివృద్ధే ధ్యేయంగా సిఎం కెసిఆర్ అన్ని రంగాలలో ముందుకు తీసుకువెళుతున్నాడని,కానీ కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంపై వివిక్ష చూపుతూ కల్లాల నిర్మాణానికి ఇచ్చిన 150 కోట్లు తిరిగి చెల్లించాలని,డిమాండ్ చేయడం సరికాదన్నారు. జిల్లా కలెక్టర్ జి.రవి,జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్,డిసిఎమ్ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి,జిల్లా గ్రంథాలయ చైర్మన్ చంద్రశేఖర్‌గౌడ్,జిల్లా రైతుబంధు అధ్యక్షులు చీటి వెంకటరావు,జెడ్పి సిఈవో రామానుజ చారి,జెడ్పి వైస్ చైర్మన్ హరిచరణ్‌రావు,జిల్లా జెడ్పిటిసిలు, ఎంపిటిసిలు,ఎంపిపిలు,వివిధ శాఖల అధికారులు,జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలె జయంతి వేడుకలు

మెట్‌పల్లి అర్బన్ / మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

డివిజన్ కేంద్రంతో పాటు డివిజన్‌లోని మెట్‌పల్లి, మల్లాపూర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో సావిత్రిబాయి పూలే 193వ జయంతిని పురస్కరించుకుని ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి మున్సిపల్ చైర్‌పర్సన్ రాణవేని సుజాత సత్యనారాయణ హాజరై మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులు మున్సిపల్ చైర్‌పర్సన్‌ను శాలువతో ఘనంగా సన్మానించారు. అలాగే పట్టణంలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బిఎస్పి శ్రేణులతో కలిసి పూలమాల వేశారు. అలాగే



చావిడి సమీపంలోని ఉర్దూ మీడియం ముందు గల సావిత్రిబాయి పూలే విగ్రహానికి పలువురు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అలాగే పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా.బూర్ల చంద్రశేఖర్ సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అలాగే పట్టణంలోని వెంకట్రావుపేట్ ఎంపియుపిఎస్, పిఎస్ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి వేడులకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఈ దేశంలో మహిళావిద్యాభివృద్ధికి మూలం తల్లి సావిత్రిబాయి పూలే అని ఆమె చేసిన త్యాగాన్ని కొనియాడారు. చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతిని జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలన్నారు. భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె వల్లే ఈరోజు మహిళలు స్వేచ్ఛగా చదువు కోగలుగుతున్నారని, ఉద్యోగాలు చేయగలు గుతున్నారని కొనియాడారు. ఆయా కార్యక్రమాల్లో దయ్య రాజారాం మాజీ సెకండ్ క్లాస్ జడ్జి, వార్డు మెంబర్లు రాజారాం, ముస్లిం నాయకులు ఖుతుబోద్దీన్, బత్తుల లక్ష్మణ్, బర్ల రమేష్, నీరటి నరేందర్, సోమిడి శ్యామ్, సోమిడి మహేష్, ప్రసాద్, బిఎస్పి నాయకులు కోల రాములు, గోరుమంత్రుల ప్రభాకర్, బర్ల సంతోష్, గిరి, నరేష్, కళ్యాణ్, ఉపాధ్యాయులు బిల్ల రాజేందర్, మనోజ్‌కుమార్, వెంకయ్య, అంజయ్య, అన్వేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని పట్టణంలోని స్వప్న కాలనీలో గల ఇండియన్ పబ్లిక్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పాఠశాల డైరెక్టర్ మాటేటి సంజీవ్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయ్ పూలే విద్యారంగంలో చేసిన సేవలను స్మరించుకుంటూ ఉపాధ్యాయులు సావిత్రిబాయ్‌పూలే ను ఆదర్శంగా తీసుకొని భావితరాలకు పౌరులను తీర్చిదిద్దాలని కోరుతూ పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ మాటేటి గట్టయ్య, పాఠశాల డైరెక్టర్ కృష్ణప్రియ, ఆంటోని, అధ్యాపక బృందం, సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపిల్ కిడ్స్ పాఠశాలలో సావిత్రి బాయి పూలే జయంతి

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో 192వ సావిత్రి బాయి పూలే జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. సావిత్రి బాయి పూలే చిత్ర పటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆమె చేసిన సేవలను పాఠశాల కరస్పాండెంట్ చదువు వెంకట్ రెడ్డి విద్యార్థినీ, విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రేణుక, రాజమణి, శారద, ఉమాదేవి, ఉషా, రేఖ తదితరులున్నారు.

## విద్యార్థులకు అభినందనలు తెలిపిన నాయకులు

ముత్తారం, ప్రభాతవార్త.

ఇటీవల పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో మొదటి స్థానంలో నిలిచి బహుమతులు సాధించిన ఖమ్మంపల్లి జడ్పిహెచ్ఎస్ హైస్కూల్ విద్యార్థులు పెద్ది మల్లీశ్వరీ, దుబాసి నవ్యశ్రీ బిఆర్ఎస్ నాయకులు అభినందించారు. అభినందించిన వారిలో నాయకులు వేల్పుల శ్రీశైలం యాదవ్, మంథని రమేష్, వార్డు మెంబర్ బూడిద రమేష్, మంతని సమ్మయ్య, అక్కపాక శంకర్, నక్క రాజయ్య, అక్కపాక బానయ్య, మంతని సతీష్‌లు అభినందించారు.

## నచ్చునూర్‌లో సావిత్రిబాయిపూలే జయంతి వేడుకలు

మానకొండూర్, ప్రభాతవార్త :



మండలంలోని పచ్చునూర్ గ్రామంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ చౌరస్తాలో మంగళవారం సావిత్రిబాయిపూలే 192వ జయంతి వేడుకలను అరేపల్లి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలతో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీ అమృతవర్షిణి, మాజీ సర్పంచ్ బైక రాజమౌళి, పార్నంది స్వామి, నీలవేణి రామస్వామి, ఐలవేణి ఐలయ్య, ఎర్రవెల్లి రాజయ్య, పిన్నింటి స్వామిరెడ్డి, కాసిరెడ్డి జగ్గారెడ్డి, వెంకటరాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రి బాయి పూలే అవార్డు అందుకున్న పొన్నం రాజేశ్వరీ

కమాన్‌పూర్, ప్రభాతవార్త.



సావిత్రి బాయి పూలే 192వ జయంతి సందర్భంగా హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో బిసి మహిళా, సంఘం పూలే జయంతి ఉత్సవాల కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల సందర్భంగా మండల కేంద్రానికి చెందిన పొన్నం రాజేశ్వరీ సావిత్రి బాయి పూలే అవార్డును అందుకున్నారు. బిసి కమీషన్ చైర్మన్ వకుళాభరణం క్రిష్ణమోహన్, బిసి వెల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం, బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఉత్సవ కమిటీ చైర్ పర్సన్ మనీ మంజరీ, బిసి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నల్లవెల్లి శంకర్ చేతుల మీదుగా ఈ అవార్డు అందుకున్నారు. ప్రస్తుతం రాజేశ్వరీ కమాన్‌పూర్ గ్రామ వార్డు సభ్యురాలిగా, బిఆర్ఎస్ మహిళా మండల అధ్యక్షురాలి కొనసాగుతున్నారు. ఈ సందర్భంగా పలువురు హర్షం వ్యక్తం చేశారు.

## నేరాలు-దారుణాలు

## పీజీ సెమిస్టర్ ఫలితాలలో శ్రీవాణి విద్యార్థుల ప్రతిభ

సుల్తానాబాద్,ప్రభాతవార్త :



శాతవాహన యూనివర్సిటీ విడుదల చేసిన పీజీ నాలుగవ సెమిస్టర్ ఫలితాలలో సుల్తానాబాద్ లోని శ్రీవాణి పీజీ కళాశాలకు చెందిన విద్యార్థులు ప్రతిభ చాటారు. కొల్లూరు రమ్య జనరల్ విభాగంలో సాధించి 2100మార్కులకు గాను 1553మార్కులు సాధించి యూనివర్సిటీ స్థాయి మార్కులతో కళాశాల ప్రథమ స్థానంలో నిలిచింది. అమ్ముల దీక్షిత విద్యార్థిని ఎం.కామ్ విభాగంలో 6.78తో ద్వితీయ స్థానంలో నిలువగా, పీజీ ద్వితీయ సెమిస్టర్ ఫలితాలలో ఎం.కామ్ కంప్యూటర్ విభాగంలో చిట్టంపల్లి శిరీష 7.78, ఎం.కామ్ జనరల్ విభాగంలో మెట్టు శ్రీలేఖ 7.24సాధించి కళాశాల టాపర్లుగా నిలిచారు. కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ బండారి కమలాకర్ అభినందించారు. పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను బహుమతిగా అందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ కమలాకర్ మాట్లాడుతూ విద్యార్థులు ఒక ప్రణాళికాబద్ధంగా చదువుతూ రాబోవు పోటీపరీక్షల్లో మంచి విజయం సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బాలసాని శ్రీనివాస్, పీజీ ఇంచార్జ్ అడిచర్ల శ్రీనివాస్, మౌనిక, పిడి సతీష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## శుద్ధమైన జలాలు అందించడంపై శ్రద్ధ వహించండి

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త.



శుద్ధమైన జలాలు అందించడంపై శ్రద్ధ వహించాలని టిబిజికెఎస్ ఆర్జీ 2 ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ అన్నారు. గత కొన్ని రోజులుగా యైటింక్లయిన్‌కాలనీలో పరిసర ప్రాంతాల్లో తాగునీరు రంగు మారి దుర్వాసన రావడంపై ఆర్జీ 2 టిబిజికెఎస్ ఉపాధ్యక్షులు అయిలి శ్రీనివాస్ ఆర్జీ 2 జిఎంను ఎ.మనోహర్‌ను సంప్రదించారు. వెంటనే స్పందించిన ఆయన సంబంధిత సివిల్ అధికారులను సమస్యలపై వెంటనే ఆరా తీసి పరిష్కరించాలని, టిబిజికెఎస్ సంఘం నాయకులతో కలిసి సందర్శించాలని ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ఆర్జీ 2 ఫిల్టర్ బెడ్స్‌ను సందర్శించి అక్కడ ఉన్న క్లీనింగ్ పద్ధతులను, వాటర్ శాంపిల్స్‌ను పరిశీలించిన అనంతరం ఐలి శ్రీనివాస్ మాట్లాడారు. శుద్ధమైన నీరు వచ్చేంత వరకు కాచి చల్చారిన నీటిని తీసుకోవాలని సూచించారు. వారి వెంట డిజిఎం సివిల్ ధనుంజయ్, ఈఈ రాజ్, జెటిఓ రాధాక్రిష్ణతోపాటు సివిల్ ఫిట్ సెక్రటరీ పుట్ట చంద్రమౌళి, రెసిడెన్షియల్ కమిటీ మసుకుల అనిల్ రెడ్డి, ఫిట్టర్ సుధాకర్, పంప్ ఆపరేటర్ కనకయ్య తదితరులున్నారు.

## ముగింపు సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

కమాన్‌పూర్, ప్రభాతవార్త.

కాటారంలోని బిఎల్ఎం గార్డెన్స్‌లో పుట్ట లింగమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన సావిత్రి బాయి పూలే జయంతి మాసోత్సవాల ముగింపు సభకు కమాన్‌పూర్ మండలం నుంచి బిఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో పార్టీ మండల అధ్యక్షుడు పిన్‌రెడ్డి కిషన్ రెడ్డి, సింగల్ విండో చైర్మన్ భాస్కర్ రావు, సర్పంచులు బొల్లపల్లి శంకర్ గౌడ్, తాడికొండ శంకర్, నీలం సరిత శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యులు ఇంతియాజ్‌తోపాటు నాయకులు రాచకొండ రవి, అనిల్ గౌడ్ తదితరులున్నారు.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల బోధనోపకరణాల మేళకు చక్కటి స్పందన

## ముఖ్య అతిథులుగా ఎంపిపి, జడ్పీటీసీ

చిగురుమామిడి, ప్రభాతవార్త



చిగురుమామిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల బోధనోపకరణాల మేళ టీఎల్ఎంలో భాగంగా (టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్) మొదటి రోజు కార్యక్రమాన్ని ఎంపిపి కొత్త వినీత శ్రీనివాస్‌రెడ్డి, జడ్పీటీసీ గీకురు రవీందర్, సర్పంచ్ బెజ్జంకి లక్ష్మణ్‌లు మంగళవారం రోజున ప్రారంభించారు. ఇందులో భాగంగా మండలంలోని 23 ప్రాథమిక ఉన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులు తాము తయారు చేసి మేళకు తీసుకువచ్చిన బోధనోపకరణాలను ప్రదర్శించారు. ఇందులో విద్యార్థుల ఉపయోగార్థం తెలుగు, ఇంగ్లీష్, గణితం, ఈవీఎస్ పాఠ్యాంశాలకు సంబంధించిన బోధనోపకరణాలలో పాఠ్యాంశాల మేళుకువలను ఈ మేళాలో అతిథులు ఎంపిపి, జడ్పీటీసీ తిలకించారు. విద్యార్థులకు బొమ్మల ద్వారా చెప్పే పాఠాలను సులభంగా అర్థం చేసుకోవటానికి ఈ బోధనో పకరణాలు ఎంతగానో ఉపయోగప డతాయని ఈ సందర్భంగా మేళకు వచ్చిన ఉపాధ్యా యులను ఎంపిపి, జడ్పీటీసీ అభినందించారు. ఒక్కో సబ్జెక్టులో ఉత్తమంగా నిలిచిన ఐదింటిని, మొత్తం నాలుగు సబ్జెక్టుల నుంచి 20గా ఎంపిక చేసి జిల్లాస్థాయి మేళాకు పంపుతామని విద్యాశాఖ తెలిపింది. ఎంపిక కోసం న్యాయనిర్ణేతలుగా సీనియర్ పీజీ హెడ్‌మాస్టర్లను నియమించినట్లు వారు తెలిపారు. అనంతరం పాఠశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సావిత్రిబా పూలే జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ఈ కార్యక్రమంలో తొలిమెట్టు మండల నోడల్ ఆఫీసర్ మునిగంటి శోభారాణి, సుందరగిరి క్లస్టర్ నోడల్ ఆఫీసర్ ఎడబోయిన రవీందర్‌రెడ్డి, వివిధ పాఠశాలల ప్రధానోపా ధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌పీలు, సీఆర్‌పీలు తదితరులు పాల్గొన్నారు.

# సంస్థాగతంగా పార్టీ బలోపేతానికి నేడు బిజెపి సమావేశం

## - పాల్గొననున్న మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి

గోదావరిఖని, ప్రభాతవార్త.



బిజెపిని సంస్థాగతంగా బలోపేతం చేయడానికి బిజెపి రామగుండం కార్పొ రేషన్ శాఖ అధ్యక్షులు గుండబోయిన లక్ష్మణ్ యాదవ్ అధ్యక్షతన నేడు గోదావరి ఖని శారదా నగర్ లోని శిశు మందిర్‌లో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందని పార్టీ రామగుండం కార్పొరేషన్ ప్రధాన కార్యదర్శులు తడగొండ నర్సయ్య, పల్లికొండ నర్సింగ్‌లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎంపీ వివేక్ వెంకటస్వామి, మాజీ ఎమ్మెల్యేలు సోమారపు సత్య నారాయణ, కాసిపేట లింగయ్య, దళిత మోర్చ జాతీయ కార్యదర్శి ఎస్.కుమార్, రామగుండం అసెంబ్లీ ప్రభారీ ఆర్ముల్లా పోచం, పాలక్ కోమటిరెడ్డి రాంగోపాల్ రెడ్డి పాల్గొంటారని తెలిపారు. నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు.

# మొక్కల పెంపకంలో జాగ్రత్తలు వహించాలి

## - ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్

ముత్తారం, ప్రభాతవార్త.



రాబోయే హరితహారానికల్లా మొక్కలను అందించే విధంగా పెంపకంలో జాగ్రత్తలు వహించాలని ముత్తారం ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ నర్సరీ నిర్వహకులకు సూచించారు. మండలంలోని దరియాపూర్ గ్రామ పంచాయతీలో నిర్వహించిన నర్సరీని ఆయన మంగళవారం పరిశీలించారు. మొక్కల పెంపకంలో తీసుకోవాల్సిన పలు జాగ్రత్తలపై నిర్వహకులకు సూచనలు చేశారు. మొక్కల పెంపకంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. ఆయన వెంట ఎంపివో వేణు మాదవ్, సర్పంచ్ గాదం స్రవంతి శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి సరిత పాల్గొన్నారు.

# కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో ఎంపిడిఓ సమీక్ష

ముత్తారం, ప్రభాతవార్త.



ముత్తారం మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరంలో ఎంపిడిఓ కలికోట శ్రీనివాస్ మండలంలోని గ్రామ పంచాయతీల కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో మంగళవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ పనులు, నర్సరీల ఏర్పాటు, టాక్స్ కలెక్షన్స్, పారిశుధ్య నిర్వహణ తదితర అంశాలపై ఎంపిడిఓ వారితో సమీక్ష నిర్వహించి, వారికి తగిన సలహాలు, సూచనలు చేశారు. ఈ సమావేశంలో ఎంపివో బైరి వేణు మాదవ్, ఎపివో దయామణి, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల టౌన్,ప్రభాతవార్త :



ఎస్సారెస్పీ కెనాల్‌లో ప్రమాదవశాత్తు పడి మరణించిన 10వ తరగతి విద్యార్థి ఆయూష్ తండ్రి ఆంజనేయులు కుటుంబ సభ్యులను పరామర్శించి,ప్రగాఢ సానుభూతి తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.వెంట పట్టణ ఉపాధ్యక్షులు దుమాల రాజ్‌కుమార్,కోపాలక దేవేంధర్,జామిర్ అలీ అద్నాన్,కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.

# సర్పంచ్ తాళ్లపల్లి సుజాతకు రాష్ట్రస్థాయి సావిత్రిబాయి పూలే అవార్డు

చొప్పదండి ప్రభాతవార్త:



మండలపరిదిలోని కొలిమికుంట గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి సుజాత శ్రీనివాస్ గౌడ్‌లకు రాష్ట్రస్థాయి సావిత్రిబాయి పూలే అవార్డును ప్రధానం చేశారు. ఈ మేరకు బిసి మహిళా సంక్షేమ సంఘం ఆద్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా హైద్రాబాద్‌లో ని రవీంద్రబారతిలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారికి ఈ అవార్డును ప్రధానం చేశారు. బిసి సంక్షేమ సంఘం కేంద్ర అద్యక్షుల జాజుల శ్రీనివాస్ గౌడ్, తెలంగాణ రాష్ట్ర బిసిమహిళా సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వహణ అధ్యక్షురాలు అవార్డు కమిటి చైర్మెన్ మణిమంజరి, ముషిరాబాద్ ఎమ్మెల్యే మూట గోపాల్ బిసి వేల్ఫేర్ ప్రిన్సిపాల్ సెక్రటరీ బుర్ర వెంకటేశం గౌడ్ లు అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ తాళ్లపల్లి సుజాత మాట్లాడుతూ గత మూడున్నర సంవత్సరాల గ్రామంలో అభివృద్ధితోపాటు సామాజిక సేవ చేసినందుకు భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే తెలంగాణ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఈ అవార్డు రావడానికి ముఖ్యంగా ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు, మండల ప్రజా ప్రతినిదులు, గ్రామ ప్రజలు, గ్రామ ప్రజా ప్రతినిధులందరి సహాకారంతోనే అవార్డు అందుకున్ననని తెలిపారు.

# పలు మృతుల కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే డా.సంజయ్‌కుమార్

జగిత్యాల రూరల్,ప్రభాతవార్త :



జగిత్యాల రూరల్ మండలం అంతర్గాం గ్రామానికి చెందిన బొంతల గంగారాం కొడుకు గంగాధర్ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.గ్రామానికి చెందిన ఊరెడి పద్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స కోసం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండగా స్థానిక నాయకులతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సిఎం సహాయనిధి ద్వారా 1.50 లక్షల విలువగల ఎల్వోసిని మంగళవారం వారి కుటుంబ సభ్యులకు అందజేశారు.అనంతరం గ్రామానికి చెందిన 6 గురు లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 7.20 లక్షల రూపాయల విలువగల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.బాలపల్లి గ్రామ బిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు మల్లేష్ అమ్మ ఎగుర్ల రాజవ్వ అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో రైతుబంధు సమితి మండల కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి,సర్పంచ్ నారాయణ,ఎంపిటిసి శ్రీనివాస్,ఉప సర్పంచ్ శేఖర్‌రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు స్వామిరెడ్డి,నాయకులు గంగాధర్,రాజిరెడ్డి, కొట్టాల మల్లేషం,శ్రీనివాస్,కిష్టయ్య, ధర్మయ్యగౌడ్, సర్పంచ్ భూపతిరెడ్డి,ఉప సర్పంచ్ గంగారెడ్డి,ఎంపిటిసి రెడ్డి రత్న రవి,నాయకులు మహేష్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

వెల్గటూర్,ప్రభాతవార్త :




సావిత్రి బాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఎస్టీయూ టిఎస్ వెల్గటూర్ మండల శాఖ ఆధ్వర్యంలో జెడ్పిహెచ్ఎస్ ఎండపల్లి,గొడిసెలపేట పాఠశాలల్లో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎస్టీయూ టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శనిగారపు రవి,రాష్ట్ర కార్యదర్శి గాలేటి తిరుపతిరెడ్డి,మండల అధ్యక్షుడు నాగం రమేష్,ప్రధానోపాధ్యాయులు బి.శ్రీనివాస్,బి.తిరుమల ఉపాధ్యాయులు రాజేశ్వరరావు,కుమారస్వామి,గణేష్,జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

# సావిత్రిబాయి సేవలు మరువలేనివి

### - పేరెంట్స్ కమిటి చైర్మెన్ సంబోజి శేఖర్



చొప్పదండి ప్రభాతవార్త:

విద్యారంగానికి మహిళ అభ్యుదయానికి సావిత్రిబాయి అందించిన సేవలు మరువలేనివని అమే సేవలు చరిత్రపుటల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటాయని గురుకుల పేరెంట్స్ కమిటి చైర్మెన్ సంబోజి శేఖర్ అన్నారు. ఈ మేరకు పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ బాలికల గురుకుల కళాశాలలో సావిత్రిబాయి జయంతి సందర్భంగా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యా యునిగా సావిత్రిబాయి సేవలు అందించారని మహాత్మజ్యోతిరావుపూలే కూడా సహకారాన్ని అందించారని తెలిపారు. 9 సంవత్సరాల చిరు ప్రాయంలో వివాహం చేసుకుని సమాజంలోని బాల్య వివాహాలను సతీ సహగమనాన్ని వ్యతిరేకించి పోరాటం చేసి మహిళల్లో చైతన్యం నింపిన మహోన్నతమూర్తి సావిత్రిబాయి పూలే అని అన్నారు. అనాడు మహిళలు చదువుకుంటే సమాజంలో చిన్న చూపు ఉండేదని అలాంటి ఆచారాలను పక్కనపెట్టి పలువురు మహిళలకు చదువు చెప్పాలనే సంకల్పంతో పాఠశాలను ఏర్పాటు చేసి చరిత్రలో నిలిచిపోయారని అన్నారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎల్స్వాతి ఉపాధ్యాయులు ఎం. అలివేలు, పి. దీప్తి, సి.హెచ్. విజయలక్ష్మి, టి. మాధురి, పి. మాదవి, టి. అనిత, వి. మంజుల, ఆర్. సబిత, సి.హెచ్. శ్రీలక్ష్మి, డి. సునంద, ఎ. సునిత, జి. హరిత, వి.ప్రసన్న లక్ష్మి, అయేషా, వి. మంజుల, వి. క్రిష్ణవేణి, కె. శారద, ఎస్. యశోద, ఆర్. స్పందన, డి. శ్యామల, కె. శైలజలను ఘనంగా సన్మానించారు. గురుకులంలో ఉన్న విద్యార్థులను సావిత్రి బాయి అశయాలకు అనుగుణంగా తయారు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పెరెంట్స్ సంబోజి శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పోతారం గ్రామంలో ఇంటింటికి బ్లాంకెట్లను పంపిణీ చేసిన సర్పంచ్

మంథని రూరల్ - ప్రభాతవార్త

మంథని మండలం పోతారం గ్రామంలోని ప్రజలు చలికాలంలో



ఇబ్బందులు పడకుండా ఉండటానికి గ్రామశివారులోని సోలార్ కంపెనీ వారి సౌజన్యంతో సర్పంచ్ జాగరి స్వప్న సది మంగళవారం గ్రామంలో బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ జాగరి స్వప్న సది మాట్లాడుతూ గ్రామంలోని 500 ప్రతి ఇంటికి, అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న విద్యార్థులకు బ్లాంకెట్‌ను పంపిణీ చేయటం జరిగిందన్నారు. చలికాలంలో ప్రజలు ఈ బ్లాంకెట్ల ద్వార చలిని తట్టుకోగలుగుతారని ఆమె అన్నారు. గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ కోసం సోలార్ కంపెనీ వారు బ్లాంకెట్లను అందించటం పట్ల సర్పంచ్ వారికి కృతజ్ఞతలు తెలిపారు.

## రామగుండం సిపికి నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పిన జిఎం

గోదావరిఖని, ప్రభాతవార్త.



రామగుండం పోలీస్ కమీషనర్ ఎస్.చంద్రశే ఖర్ రెడ్డికి సింగరేణి ఆర్జీ 1 జిఎం కల్వల నారాయణ నూతన సంవత్సర శుభాకాంక్షలు చెప్పారు. మంగళవారం నాడు సిపి చంద్రశేఖర్ రెడ్డిని జిఎం కల్వల నారాయణ మర్యాద పూర్వకంగా కలిసి బొకే అందజేసి, శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత సంవత్సరం శాంతి భద్రతలకు అందించిన సహకారానికి ధన్యవాదాలు తెలుపుతూ, అదేవిధంగా ఈ నూతన సంవత్సరంలో కూడా సింగరేణికి తమవంతు సహకారాన్ని అందించాలని కోరారు. జిఎంతోపాటు ఎన్విరాన్‌మెంట్ అధికారి ఆంజనేయప్రసాద్ ఉన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

బీర్‌పూర్,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా బీర్‌పూర్ మండలం తాళ్ల ధర్మారం గ్రామంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు మంగళ వారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘ నాయకులు నారపాక రవీంధర్, లక్ష్మణ్‌లు మాట్లాడుతూ భారతీయ సంఘ సంస్కర్త, ఉపాధ్యాయురాలు,సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘ నాయకులు రమేష్,లక్ష్మణ్,తోట స్వామి,నారపాక శేఖర్,తోట భూమేష్,ఎస్టీ సంఘ నాయకులు బద్ది భీమయ్య,మంగారపు శ్రీను,తట్ట మల్లేష్,బీసి సంఘ నాయకులు రాజేశం,గద వెంకటేష్,మాల సంఘ నాయకులు సింగారి శంకర్,రాజారావు,నాగేష్,వర్ధన్,సురేష్,ఇతర సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## బహుజన సమాజ్‌పార్టీ ఆధ్వర్యంలో సావిత్రిబాయి ఫూలే జయంతి వేడుకలు

మంథని రూరల్ - ప్రభాతవార్త



బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర యంలోదేశంలోని తొలి ఉపాధ్యాయురాలు అయిన సావిత్రిబాయి ఫూలే 192వ జయంతి వేడుకలను మంగళవారం నిర్వహించారు. మంథని అంబేద్కర్ చౌరస్తాలో సావిత్రి బాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు ఆర్పించారు. ఈ కార్యక్రమంలో బిఎస్సీ మంథని నియోజకవర్గం ఇంఛార్జీ జనగామ రవికుమార్, స్వేరో జిల్లా కార్యదర్శి బెజ్జాల లక్ష్మణ్, మండల కన్వీనర్ గుగ్గిళ్ల రాజ్‌కుమార్, కాసిపేట రాజ్‌కుమార్, బొంకూరి అజేయ్, రేనికుంట్ల మల్లేశ్,శ్యామ్, కాసిపేట నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ఎమ్మెల్యేను కలిసిన జగిత్యాల మేరు సంఘం సభ్యులు

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల జిల్లా మేరు సంఘం నూతన అధ్యక్షుడు గట్ల రమేష్,కోశాధికారి రామగిరి శ్రీనివాస్,జగిత్యాల శాసన సభ్యులు డా.సంజయ్ కుమార్‌ను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన కార్యవర్గాన్ని అభినందించడం జరిగింది.జగిత్యాల పట్టణ అధ్యక్షుడు మాడిశెట్టి మల్లేషం,ప్రధాన కార్యదర్శి రాపర్తి గణేష్,ఉపాధ్యాక్షుడు రాగిల్ల నారాయణ,కోశాధికారి మ్యాతరి మహేష్,మాజీ ప్రధాన కార్యదర్శి వోదెల గంగాధర్,మాజీ కోశాధికారి గట్ల రాధకిషన్,పలువురు మేరు సంఘం నాయకులు కలిశారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

కొడిమ్యాల ప్రభాత వార్త



కొడిమ్యాల మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో మంగళవారం రోజున సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు, ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ఎం. సంజీవ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక స్త్రీ విద్య కోసం సావిత్రిబాయి పూలే చేసిన కృషిని కొనియాడుతూ, ఆమెను ఆదర్శంగా తీసుకోవాలని విద్యార్థులకు సూచించారు, ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి. తిరుపతి, అధ్యాపకులు, ఆఫీస్ సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## 2.50 లక్షల ఎల్వోసి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :



జగిత్యాల పట్టణ వాణి నగర్‌కు చెందిన ఎం.నరసమ్మ అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స నిమిత్తం ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతూ ఉండగా బిఆర్ఎస్ నాయకులు,వడ్డెర సంఘ రాష్ట్ర అధ్యక్షులు మొగిలి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా సిఎం సహాయనిధి ద్వారా నిమ్స్‌లో చికిత్స నిమిత్తం 2.50 లక్షల విలువగల ఎల్వోసిని జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో నరసమ్మ కుటుంబ సభ్యులకి అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్.ఈ కార్యక్రమంలో జెడ్పి వైస్ చైర్మన్ హరి చరణ్‌రావు,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,నాయకులు దావా సురేష్,అభిలాష్,యూత్ అధ్యక్షుడు గిరి తదితరులు పాల్గొన్నారు.

## వీణాధరిలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

చొప్పదండి ప్రభాతవార్త:

సావిత్రిబాయి పూలే జయంతిని వీణాధరి హైస్కూల్‌లో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ తిప్పర్తిశ్రీనివాస్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులకు విద్యార్థులు శాలువాతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఒక సంఘ సంస్కర్త, రచయిత, అణుగారిన వర్గాల కోసం నిరంతరం శ్రమించారని అన్నారు. లక్ష్యాన్ని ఏర్పారుచుకుని ఆ లక్ష్యాన్ని సాధించడానికి సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొక్కుల శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఆంజనేయులు, కే. శ్రీనివాస్, చంద్రశేఖర్, కే. చంద్రశేఖర్, మల్లేశం, పరశురాం, సుప్రియ, సువర్ణ, సరిత, స్వప్న, లాశ్రిత, సాహితి, సంతోష్, జనార్దన్, విద్యార్థులు పాల్గొన్నారు.

మెటుపల్లి వార్త

# పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం

**-సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమొరెడ్డి కరంచంద్**

మెట్‌పల్లి అర్బన్ - ప్రభాతవార్త :

పాలకుల నిర్లక్ష్యం...అధికారుల అలసత్వం వెరసి మెట్‌పల్లి బస్‌డిపో తన రూపు కొల్పోతుంది. దశాబ్దాలుగా నిండు బస్సులతో కళకళలాడుతున్న మెట్‌పల్లి బస్‌డిపో నేడు పాలకుల స్వార్థ రాజకీయాలతో తన ఉనికిని కొల్పోయే ప్రమాదం ఏర్పడిందని సుప్రీంకోర్టు అడ్వకేట్ కొమొరెడ్డి కరంచంద్ ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత 20నెలలుగా డిపోకు మేనేజర్ లేకుండా బస్‌డిపోను ఎలా నిర్వహిస్తున్నారని ప్రశ్నించారు. గతంలో మెట్‌పల్లి డిపో నుండి ప్రయా ణికుల సౌకర్యార్థం దాదాపు 57బస్సులు వివిధ రూట్లలో తిరిగేవని ప్రస్తుతం వాటి సంఖ్య 29కి చేరుకున్నాయని ఆరో పించారు. కోరుట్ల నియోజక వర్గంలో నాలుగు మండలాల్లోని వేల మంది ప్రజలు తమ పనుల నిమిత్తం ప్రతినిత్యం ఆర్టీసి బస్సులలో ప్రయాణం కొనసాగిస్తారని కాని స్థానిక ఎమ్మెల్యే ప్రజల అవసరాలను పట్టించుకోకుండా అభివృద్ధి పథంలో నడిచే మెట్‌పల్లి బస్‌డిపోను ఒక పథకం ప్రకారం నిర్వీర్యం చేస్తూ తుదకు మూసివేసే దిశగా అడుగులు వేయిస్తున్నారాని మండిపడ్డారు. వాటి స్థానంలో సరిపడ కొత్తగా బస్సుల సంఖ్యను పెంచి ఇతర డిపోలకు ఇచ్చిన బస్సులను తిరిగి తీసుకోవాలని కోరారు. మెట్‌పల్లి బస్‌డిపోలో జరుగుతున్న పరిస్థి తులను క్షుణ్ణంగా పరిశీలిస్తు న్నామని తక్షణమే డిపో మేనేజర్‌ను నియమించి కొనసాగించాలని డిమాండ్ చేస్తూ డిపోలో జరుగుతున్న పరిణా మాలపై రవాణా శాఖ మంత్రితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సి.ఎస్.సోమేష్ కుమార్‌తో చర్చించనున్నట్లు తెలిపారు.



## మహిళాలోకానికి ఆదర్శం సావిత్రిబాయి పూలే

మంథని - ప్రభాతవార్త



భారతదేశ తొలి ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త సామాజిక ఉద్యమకారిణి అయిన సావిత్రిబాయి పూలే మహిళాలోకానికి ఆదర్శప్రాయమని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు. మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకుని పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు సావిత్రిబాయిపూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాలవారి అభ్యున్నతికోసం అలుపెరుగని పోరాటం చేసి మహిళా విద్యాభివృద్ధి కోసం ఎనలేని కృషిచేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని వారు కొనియాడారు. విద్య సకల సమస్యలకు పరిష్కారమార్గమని పేర్కొన్న పూలే దంపతుల జీవితాలు సమాజానికి ఆదర్శనీయమన్నారు. బిసిసెల్ డివిజన్ అధ్యక్షుడు గోటికార్ కిషన్, పట్టణ అధ్యక్షుడు భండారి ప్రసాద్,పోలు శివ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాం గ్రెస్ నాయకులు ఇనుముల సతీష్, జంజర్ల శేఖర్, కౌన్సిలర్ పెంద్రు రమసురేశ్‌రెడ్డి, మంథని సత్యం, ఆజీంఖాన్, గుండా రాజు, మద్దెల రాజు, సీమంతుల ఓదెలు, దొరగోర్ల శ్రీనివాస్, కుడుదుల వెంకన్న, జిల్లా సోషల్‌మీడియా ఇంఛార్జీ ఆరెల్లి కిరణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రెవెన్యూ సిబ్బంది

మంథని - ప్రభాతవార్త



నూతన సంవత్సర శుభాకాంక్షలను మంగళవారం మంథని రెవెన్యూ అధికారి బండి ప్రకాశ్ ఆధ్వర్యంలో ఆర్డీవో వీరబ్రహ్మచారికి తన కార్యాలయం సిబ్బంది ద్వార పుష్పగుచ్చం అందించి తెలిపారు. కొత్త సంవత్సరం 2023 రెవెన్యూ సిబ్బందితో పాటు అందరికి మంచి జరుగాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఆర్డీవో వీర బ్రహ్మచారి మాట్లాడుతూ 2023 సంవత్సరంలో గతంతో కన్న మెరుగైన రీతిలో రెవెన్యూ ఉద్యోగులు విధినిర్వాహణ చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో కార్యాలయం సూపరిండెంట్ తూము రవిందర్, మంథని డిటి గిరి, ఆర్ఐలు రాజిరెడ్డి, త్రివేణి తో పాటు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## నూతన సంవత్సరంలో అందరు సంతోషంగా ఉండాలి

**- తాహసీల్దార్ బండి ప్రకాశ్**

మంథని - ప్రభాతవార్త



నూతన సంవత్సరం 2023లో మంథని మండలం ప్రజలు అందరు సుఖ సంతోషాలతో ఆనందంగా ఉండాలని మంథని తాహసీల్దార్ బండి ప్రకాశ్ అన్నారు. ముక్కోటి ఏకాదశి సందర్భంగా ఆయన పట్టణం లోని శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో ఉత్తర ద్వారంలో స్వామివారిని దర్శించుకున్న అనంతరం మాట్లాడారు. మండలంలోని ప్రజలు ముఖ్యంగా రైతులు సంతోషంగా ఉండాలని వారికి అవసరమైయ్యే విధంగా వర్షాలు పుష్కలంగా కురియాలని ఆయన అన్నారు. అన్నివర్గాల వారు ఈ నూతన సంవత్సరంలో ఆనందంగా ఉండేవిధంగా ఆ భగవంతుడు చూడాలని ఆయన అన్నారు. ముక్కోటి ఏకాదశి రోజు భగవంతున్ని దర్శించుకోవటం తనకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఆయన వెంట డిప్యూటి తాహసీల్దార్ గిరితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రభుత్వ వైద్యుడికి ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



మల్లాపూర్ మండల పిహెచ్‌సి ఆరోగ్య కేంద్రానికి జాతీయ స్థాయిలో ఉత్తమ స్థాయి పిహెచ్‌సిగా ఎంపికైన సందర్భంగా ఇందుకు కృషి చేసిన మండల వైద్యాధికారి రాకేష్‌కుమార్‌ను, వైద్య సిబ్బందిని మంగళవారం మండల నాయి బ్రహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సంఘ మండలాధ్యక్షుడు మంగళారపు ఆనంద్ మాట్లాడుతూ మల్లాపూర్ మండల ఆసుపత్రికి గుర్తింపు కొరకు కృషి చేసిన సిబ్బందికి, డాక్టర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాక్షుడు వెంకట్, సభ్యులు నరేష్, ముత్యాల నర్సయ్య, హరీష్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్‌లకు ఘన సన్మానం

మల్లాపూర్ - ప్రభాతవార్త :



ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన మైనార్టీ కార్పొరేషన్ ఋణాల కోసం అవసరమయ్యే 200కు పైగా లబ్దిదారుల కుల ఆదాయ ధృవీకరణ పత్రాలను సకాలంలో మంజూరు చేసినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ మండలంలోని హుస్సేన్‌నగర్ సర్పంచ్ సయ్యద్ హైదర్ కార్యాలయంలో కలిసి శాలువతో మంగళవారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జగ్గాసాగర్ పిహెచ్‌సి వైద్యాధికారిగా అంజిత్‌రెడ్డి

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మండలంలోని జగ్గాసాగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన వైద్యాధికారిగా అంజిత్‌రెడ్డి మంగళవారం పిహెచ్‌సిలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తానని తెలిపారు. కాగా ఇక్కడ విధులు నిర్వహించిన వైద్యాధికారి నరే ంద్ర ఉన్నత వైద్య విద్య కోసం వెళ్ళగా...ఆయన స్థానంలో అంజిత్‌రెడ్డి పూర్తి స్థాయి వైద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించారు. అనంతరం పిహెచ్‌సి సిబ్బంది ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది లక్ష్మి, ప్రభావతి, హేమలత, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జరిగిన సావిత్రి భాయి పూలే జయంతి

కాల్వశ్రీరాంపూర్,ప్రభాతవార్త :



కాల్వశ్రీరాంపూర్ మండల పరిషత్ సమావేశ ఆవరణలో మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతి ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ మొట్టమొదటి మహిళా అధ్యాపకురాలుగా విధులను నిర్వహించి ఎందరో మహిళలకు ధైర్యం చెప్పి నా మహిళ ఆమె ఆశయం మహిళలు అన్ని రంగాలలో రాణించాలన్నదే ఆమె కోరిక అని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వంగల తిరుపతిరెడ్డి,ఎంపీపీ నూనెటి సంపత్ యాదవ్, గొడుగు రాజకొమురయ్య,ఆడెపు రాజు,జిన్న రామచంద్రారెడ్డి, జూకంటి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మెట్‌పల్లి ఎస్సైకి ఘన సన్మానం

మెట్‌పల్లి రూరల్ - ప్రభాతవార్త :



మెట్‌పల్లి ఎస్సైగా ఇటీవల పదవి బాధ్యతలు స్వీకరించిన శ్యామ్‌రాజ్‌ను బిజెపి మండలా ధ్యక్షుడు కొమ్ముల రాజ్‌పాల్‌రెడ్డి, బిసి సెల్ మండలాధ్యక్షుడు బోగ గంగాధర్‌లు మంగళవారం మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. అనంతరం శాలువతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణ ప్రాంగణాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే

మెట్‌పల్లి టౌన్ - ప్రభాతవార్త :

పట్టణంలో నూతనంగా నిర్మించ బోయే ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవన నిర్మాణ ప్రాంగణాన్ని ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు మంగళ వారం పరిశీలించారు. ఈమేరకు ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈనెల 5న మంత్రి హరీష్‌రావు ఆసుపత్రి నిర్మాణానికి శంఖుస్థాపన చేయడానికి విచ్చేయనున్నట్లు తెలుపుతూ నిర్మాణ ప్రాంగణ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ అమరేశ్వర్, ఎస్సై, మున్సిపల్ కమీషనర్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో సావిత్రిబాయి జయంతి వేడుకలు




**రామగిరి, జనవరి03, ప్రభాతవార్త**

మండలంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో మంగళవారం సావిత్రిబాయి పూలే 192వ జయంతి పురస్కరించుకొని భారతదేశపు మొదటి మహిళ ఉపాధ్యాయ దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ (ప్రైయివేట్ పాఠశాల్లో) మహిళ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ఉపాధ్యాయులు ముందుగా సావిత్రిబాయి 192వ జయంతి పురస్కరించుకొని పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయిపూలే పని చేశారన్నారు. ఉపాధ్యాయురాలుగా అమె గొప్ప తనంను విద్యార్థులకు మహిళ ఉపాధ్యాయులు వివరించారు. అదే విధంగా అమె అణగారిన వర్గాల బాలికలకు విద్యా అందిం చడంకు, సామాజిక దురాచాలను రూపు మాపడంలో పూలే చేసిన కృషిని వివ రించారు. సావిత్రిబాయిని ఆదర్శంగా తీసుకొని సామాజిక సేవకు, దేశాభివృద్ధికి విద్యార్థులు పాటుడాలని కోరారు. ఈకార్య క్రమంలో పాఠశాల కరస్పాండెంట్ తిరుపతి రెడ్డి, పాఠశాల ప్రధానో పాధ్యాయులు బర్ల శ్రీనివాస్, డైరెక్టర్లు శ్రీధర్ బాబు, అనిల్ కుమార్, రంజిత్‌రెడ్డి, మహిళ ఉపాధ్యా యులు ప్రశాంతి, శారధ, జ్యోతి, రాణి, తదితరులున్నారు.




## విధుల్లో చేరిన జూనియర్ ఇన్స్పెక్టర్ రాజయ్య

**రామగిరి, జనవరి03, ప్రభాతవార్త**



మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3 ఏరియాలో ఎస్ అండ్ పిసీ నూతన జూనియర్ ఇన్స్పక్టర్‌గా పుట్టపాక రాజయ్య మంగళవారం విధుల్లో చేరారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సింగరేణి సంస్థ ఆర్జీ3,ఏపిఎ ఏరియాల ఎస్ అండ్ పిసీ సెక్యూరిటీ విభాగంలో జూనియర్ ఇన్స్పక్టర్‌గా పనిచేస్తున్న చంద శ్రీనివాస్ గత మూడురోజుల క్రితం ఆర్జీ1కి బదిలీ అయ్యారు. ఈయన స్థానంలో బెల్లంపల్లి నుంచి ఆర్జీ3,ఏపిఎ ఏరియాల ఎస్ అండ్ పిసీ సెక్యూరిటీ విభాగంకు జూనియర్ ఇన్స్పక్టర్‌గా పుట్టపాక రాజయ్య బదిలీ అయ్యారు. ఈక్రమంలో మంగళవారం ఆర్జి3 ఏరియా జనరల్ మేనేజర్ తన్నీరు వెంకటేశ్వర రావును కలిసి రిపోర్టు చేసి విధుల్లో చేరారు.

## సీలింగ్ భూమిని వడ్లమార్కెట్‌కు కేటాయించండి

### - తాహసీల్దార్‌కు చిన్నఓదాల గ్రామస్థుల వినతి

**మంథని రూరల్ - ప్రభాతవార్త**



మండలంలోని చిన్నఓదాల గ్రామ శివారులోని నేతులపల్లి చెరువు శిఖంలో ఉన్న 4.1ఎకరాల భూమిని గ్రామంలో వడ్ల మారె ్కట్‌కు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం గ్రామ రైతులు తాహసీల్దార్ బండి ప్రకాశ్‌కు వినతిపత్రం అందించారు. నేతుపల్లి చెరువు శిఖం సర్వే నంబర్ 225ను అనుకొని 226,229 సర్వేనంబర్లలోని 4ఎకరాల 1గుంట సీలింగ్ భూమి రెడ్లపేరుమీద పట్టాకు ఉందని సీలింగ్‌భూమిలో ఉన్న ఈ స్థలాన్ని రెడ్ల పేరును తొలగించి వడ్లమార్కెట్‌కు కేటాయించాలని వారు కోరారు. 229 సర్వేనంబర్‌లోని 1ఎకరం 35గుంటలు సీలింగ్ భూమిలో గత 20 సంవత్సరాల నుండి రైతులు వడ్లు పోసుకుంటు మార్కెట్‌గా వాడుకుంటున్నామని కావున ఈ భూమిని చిన్నఓదాల వడ్ల మార్కెట్ పేరుపైన పట్టాఇవ్వాలని వారు కోరారు. అదేవిదంగా 226 సర్వేనంబర్‌లోని 2ఎకరాల 6గుంటలు సీలింగ్ భూమిని రెడ్లకు కాకుండా చిన ్న ఓదాల గ్రామానికి చెందిన ఎస్సీ, ఎస్టీ నిరుపేద కుటుంబాలను గుర్తించి పట్టాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకోవాలని వారు కోరారు.

## గ్రామాల వారిగా నూతన కమిటిల ఏర్పాటు

**చొప్పదండి ప్రభాతవార్త:**



పిసిసి ఇచ్చిన పిలుపు మేరకు మండలంలోని గ్రామాలు, పట్టణంలోని డివిజన్ల కమిటిల నియామకం కోసం ముఖ్య నాయకుల సమావేశంలో జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి తో కలిసి రాష్ట్ర నాయకులు సమద్ నవాబ్ ముఖ్య అథితిగా హజరై అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ పిసిసి అద్యక్షులు రేవంత్‌రెడ్డి ఇచ్చిన పిలుపు మేరకు సంక్రాంతి పండగలోపు గ్రామాల వారిగా నూతన కమిటిలను ఏర్పాటు చేసి తదనంతరం పట్టణ, మండల కమిటీలను పూర్తి చేస్తామని అన్నారు. ఇది ఎన్నికల సంవత్సరం కాబట్టి బూత్ స్థాయిలో పార్టీని పటిష్టపరిచి రాబోవు ఎన్నికలకు పూర్తి సన్నద్ధం చేస్తామని అన్నారు. ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి, కౌన్సిలర్లు గంగయ్య గౌడ్, కొట్టె అశోక్, మాజీ ఎంపిటిసి రంగన్న, జిల్లా బిసిసెల్ ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, మావురపు రాములు, కడారి శంకర్, సంబోజి సునిల్, నిజానపురం చందు, చిప్ప శ్రీనివాస్, వెల్మ రాజిరెడ్డి, దూస కైలాసం, బండారి అంజనేయులు, బొడిగే తిరుపతి, నెల్లి సంతోష్, కచ్చు కొమురెల్లి, కట్టెకోల అరుణ్, తదితరులు పాల్గోన్నారు.

## పరిసరాల పరిశుభ్రతపై అవగాహన ర్యాలీ

**సిరిసిల్ల టౌన్, జనవరి 03, ప్రబాతవార్త :**

స్వచ్ఛ బారత్ అభియాన్‌లో బాగంగా పరిశుభ్రత పచ్చదనంపై అవగాహన



ర్యాలీ నిర్వహించారు. మంగళవారం సిరిసిల్ల జిల్లా వైద్యశాల ఆద్వర్యంలో సిబ్బంది, డాక్టర్లు ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి పరిశుభ్రత, పచ్చదనంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ మురళీదర్‌రావు, ఆర్ఎంఒ డాక్టర్ రఘు, డాక్టర్ నాగరాజు, ఎంసిహెచ్ ఇంచార్జి డాక్టర్ తిరుపతి డాక్టర్లు, స్టాప్ నర్స్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి బలోపేతానికి కృషి చేయాలి

### పార్లమెంటు కన్వీనర్ ప్రవీణ్‌రావు

**కొడిమ్యాల ప్రభాత వార్త:**



బిజెపి బలోపేతానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పార్లమెంటు కన్వీనర్ ప్రవీణ్‌రావు అన్నారు, మంగళవారం పార్టీ కార్యాలయములో పార్లమెంటు కన్వీనర్ ప్రవీణ్‌రావు అసెంబ్లీ కన్వీనర్ పెరుక శ్రావణ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు, వారు మాట్లాడుతూ గంగాధర మండలములో నియోజక వర్గ వర్చువల్ సమావేశం జరుగనుందని మండలాల నుండి అందరూ హాజరు కావాలని జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా పాల్గొంటారని ఈ సమావేశానికి హాజరు కావాలని వారు తెలిపారు, ఈ కార్యక్రమములో ఏలేటి నరసింహారెడ్డి, బుచ్చిరాములు, బండ నరసింహారెడ్డి, కంచర్ల మనోజ్, రాంచంద్రరావు, బొక్కెన అరుణ్, కాయిత అంజయ్య, బైరి ప్రశాంత్, మానుపాటి శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో జన్మదిన వేడుకలు

**ఎలిగేడు,ప్రభాతవార్త :**

మండలం లలితపల్లె అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ జ్యోతి, పిల్లలు,బాలింతల మధ్య కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలను జరుపుకున్నారు.అంగన్వాడి కేంద్రంలో పిల్లలు,బాలింతలు,గర్భిణీ మధ్య జరుపుకోవడం సంతోషంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా సరస్వతి,పిల్లలు,బాలింతలు,గర్భిణీలు పాల్గొన్నారు.

## విద్యాభివృద్ధికి పూలే సేవలు మరువలేనివి-తోట

**రామగిరి, జనవరి03, ప్రభాతవార్త**



విద్యాభివృద్ధి కొరకు సావిత్రిబాయి పూలే చేసిన సేవలు మరువలేనివని రామగిరి కాంగ్రెస్ మండల అధ్యక్షులు తోట చంద్రయ్య మంగళవారం అన్నారు. వివరాల్లోకి వేళ్ళితే రామగిరి మండలంలోని సెంటీనరీకాలనీలోని శ్రీపాద భవన్‌లో సావిత్రిబాయి జయంతి వేడుకల్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పూలే బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కొరుకు నిరంతరంగా పని చేశారని అన్నారు. అదే విధంగా ఉపాధ్యాయురాలుగా విద్యాభివృద్ధి కోసం అమె చేసిన సేవలు మరువలేనివని అన్నారు. సంఘ సంస్కర్తగా సామాజిక ఉద్యమకారిణిగా ఎంతోమంది జీవితాల్లో వెలుగులు నింపిపారని అన్నారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షుల కాట సత్యం, తదితరులున్నారు.

## బాలుర ఉన్నత పాఠశాలలో టిఎల్ఎం మేళా

**చొప్పదండి ప్రభాతవార్త:**



పట్టణంలోని ఈ నెల 3న బాలుర ఉన్నత పాఠశాలలో టిఎల్ఎం మేళా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు వారి బోదనకు సంబందించి తెలుగు, గణితము, అంగ్లము, పరిసరాల విజ్ఞానంకు సంబందించిన టిఎల్ఎం తీసుకుని వచ్చి మేళాలో ప్రదర్శించారు. ఒక్కొక్క ఉపాధ్యాయుడు ఒక్కో రకమైనటువంటి టిఎల్ఎంను తీసుకుని రావడం జరిగిందని, దీనివల్ల మండలంలోని ఉపాధ్యాయులు అందరూ కూడా అందరి ఆలోచనలను షేర్ చేసుకుని వారి పాఠశాలలో దానికి అనుగుణంగా విద్యార్థి వారి విద్యార్థులకు బోదించి విద్యార్థుల అభివృద్ధికి తోడ్పడడం జరిగిందని వారికి సులభంగా అర్థమయ్యే విధంగా బోదించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి అంబటి వేణుకుమార్, ప్రధానోపాధ్యాయురాలు కరుణ, సావిత్రి, ఆర్పీలు అనిల్‌కుమార్ రెడ్డి, సుజాత మేడం, శాంతికిరణ్, సాయి, ఉపాధ్యాయులు హరిచరణ్, నాగభూషణం, కనుకయ్య, సిఆర్పీలు తదితరులు పాల్గోన్నారు.

# ఆర్ఎఫ్‌సిఎల్ బాధితుల సమావేశానికి గైర్హాజరు అయిన అఖిల పక్షం

**- సమావేశంలో పాల్గొన్న 120 మంది బాధితులు**

**- బయటపడుతున్న మరో కోణం - లెక్కకు రాని 135 మంది బాధితుల జాబితా**

**- డబ్బులు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయం**

**గోదావరిఖని, ప్రభాతవార్త:** రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్ ్స (ఆర్ఎఫ్‌సిఎల్) బాధితుల సమావేశానికి అఖిల పక్షానికి చెందిన నాయకులు ఎవ్వరూ హాజరు కాలేదు. మంగళవారం గోదావరిఖని మార్కండేయకాలనీలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన ఈ సమావేశంలో దాదాపు 120 మంది బాధితులు పాల్గొనగా, అఖిల పక్షంలో కొనసాగుతున్న నాయకులు ఎవ్వరూ హాజరు కాక పోవడం సమావేశంలో చర్చనీయాంశం అయ్యింది. ఇందులో దాదాపు 130 మంది బాధితుల నుంచి డబ్బులు వసూలు చేసిన ఇద్దరు సైలెంట్ దళారులు అజ్ఞాతంలో ఉన్నట్లు తెలుస్తోంది. బాధితులను బయటకు రానివ్వకుండా మెనేజ్ చేస్తున్నట్లుగా సమాచారం. ఈ 130 మంది ఇద్దరు దళారులుగా వ్యవహరించినట్లుగా చెప్పుకుంటున్నారు. ఇందులో ఒకరు 60, 70 మంది నుంచి డబ్బులు వసూలు చేసిన దళారీ ఊరు వదిలిపెట్టి పరారు అయినట్లుగా తెలుస్తోంది. మరో అభ్యర్థి అజ్ఞాతంలోనే ఉంటూ బాధితులకు డబ్బులు ఇస్తామని నమ్మబలుకుతున్నట్లు తెలుస్తోంది. ఈ ఇద్దరు దళారుల పేర్లు సబ్ కాంట్రాక్టర్ల దృష్టికి అధికారికంగా రాకపోవడం బాధితుల్లో ఆసక్తికరంగా తయారయ్యింది. ఈ దళారులకు ఎవరు నాయకత్వం అనేది ఆసక్తిగా తయారు అయ్యింది. దాదాపు 120 మంది ఈ సమావేశానికి హాజరు అయినప్పటికీ బాధితుల పేర్లు జాబితాలో





లేకపోవడంతో బాధితులు ఆందోళన చెందుతున్నారు. ఇంకా కొంత మంది పేర్లు కావాలనే గల్లంతు చేసుంటారనే వాధనలు వస్తున్నాయి. ఈ జాబ్ రాకేట్‌కు సంబంధించిన వ్యవహారాన్ని కొలిక్కి తెస్తామనుకున్న అఖిల పక్ష నాయకుల ప్రతిపాదనలు కూడా చెల్లుబాటు కావడంతో ఇప్పటికే కొంత మంది అఖిల పక్షం నుంచి వైదొలుగగా కొంత వరకైనా న్యాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్న నాయకులు కూడా ఈ రోజు సమావేశానికి గైర్హాజరు కావడం చర్చనీయాంశం అయ్యింది. దాదాపు 3 కోట్ల రూపాయలు మాత్రమే ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని, ఆ డబ్బు ఎవరికి పంచడం సాధ్యం కాదని, అంతకు మిక్కిలి సబ్ కాంట్రాక్టర్లు ఇవ్వడానికి సిద్ధంగా లేరని, వారు కూడా నిరాశ నిస్పృహలతో బాధితులకు సరైన సమాధానం చెప్పలేమని భావిస్తున్నట్లుగా తెలుస్తోంది. గోదావరిఖని పారిశ్రామిక ప్రాంతంలో ఇప్పటి వరకు అనేక పరిశ్రమలు వచ్చాయి... అనేక మంది కార్మికులు, కాంట్రాక్టు కార్మికులు పైరవీల ద్వారా వేల సంఖ్యలో నియమించబడ్డారు. కానీ ఇంత దౌర్భాగ్య పరిస్థితి ఏనాడు నెలకొనలేదు. డబ్బులు తీసుకొని ఇష్టారాజ్యంగా నిరుద్యోగులను ఆవేదనకు గురి చేయడం ఇబ్బంది కరమైన వాతావరణంగా కనిపిస్తుంది. ఈ సమస్య పరిష్కారం ఎటువైపు మలుపు తిరుగుతుందోనని అందరూ ఆసక్తిగా చూస్తున్నారు.

# సిఎం కేసీఆర్ చెప్పేదొకటి...చేసేదొకటి

**- దళిత సిఎం,దళితులకు మూడెకరాల భూమి ఎక్కడా..?**

**- తెలంగాణ రైతులను మోసం చేసిన ఘనత కెసిఆర్‌దే..**

**- పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి**



**గొల్లపల్లి,ప్రభాతవార్త :** సిఎం కెసిఆర్ చెప్పేదొకటి చేసేదొకటని,దళితులను మోసం చేసిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుతుందని పట్టభద్రుల ఎమ్మెల్సీ టి.జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రంలో స్థానిక ఫంక్షన్‌హాల్‌లో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ చెప్పేదొకటి చేసేదొకటని,తెలంగాణ వచ్చిన వెంటనే ముఖ్యమంతిగా దళితుడిని చేస్తానని,దళితులని మోసం చేశారని,మూడెకరాల భూమిని ఇస్తానని మాయమాటలు చెప్పి మభ్యపెట్టి,ఇప్పుడు దళిత బంధు పేరుతో మరోకసారి దళితులను మోసం చేస్తున్నారని ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి సిఎం కెసిఆర్‌పై మండిపడ్డారు.జనాభా ప్రాతినిధ్యం విధంగా 16 శాతం ఉన్న దళితులకు మూడు మంత్రి పదువులు ఇవ్వవలసి ఉండగా కేవలం ఒక్కటి మాత్రమే ఇచ్చి చేతులు దులుపుకోవడం సరికాదని,దళితుల్లో ఎన్నో సామాజిక వర్గాలు ఉండగా కేవలం ఒకే వర్గానికి మంత్రి పదవి ఇవ్వడం వెనుక ఉన్న రహస్యం ఏమిటని ఎమ్మెల్సీ ఫైర్ అయ్యారు.తెలంగాణలో 24 గంటల కరెంటు ఇస్తానని తెలంగాణ ప్రజలను,రైతులను మోసం చేశారని,ఇప్పుడు బిఆర్ఎస్ పార్టీ పేరుతో దేశంలోని అన్ని రాష్ట్రాలకు ఉచిత విద్యుత్ ఇస్తానని దేశ ప్రజలను మోసం చేయడానికి ముందుకు వస్తున్నారని అన్నారు.ఎన్‌టిపిసి ద్వారా రూ.5కే లభ్యమయ్యే కరెంటును కేవలం కమీషన్ల కోసమే కక్కుర్తి పడి జెన్కో కంపెనీ ద్వారా ఒప్పందం చేసుకొని ప్రైవేటీకరణ ద్వారా 12 రూపాయలకు కొనుగోలు చేస్తున్నారని విమర్శించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్‌కుమార్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గొల్లపల్లి గ్రామ సర్పంచ్ ముస్కు నిశాంత్‌రెడ్డి,సర్పంచులు,రేవెల్ల సత్యనారాయణగౌడ్,చిర్ర గంగాధర్,పురంశెట్టి పద్మవెంకటేష్,సరసాని రాజ్యలక్ష్మితిరుపతిరెడ్డి,ఎక్స్ సర్పంచ్ రేవెళ్ల లింగన్న గౌడ్,ఉపసర్పంచ్ కొండ వెంకటేష్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజన్న సేవలో మహారాష్ట్ర మంత్రి సుధీర్ మునిగంటి వార్



**వేములవాడ, ప్రభాతవార్త :** వేములవాడ శ్రీరాజరాజేశ్వరస్వామివారిని మహారాష్ట్ర మత ్స్య సాంస్కృతిక అటవీశాఖ మంత్రి సుధీర్ మునిగంటి కుటుంబ సమేతంగా మంగళవారం దర్శించుకున్నారు. ఆలయంలోకి ప్రవేశించిన ఆయనకు అర్చకులు ఆలయ అధికారులు ఘనంగా స్వాగతం పలికారు. గర్భాలయంలో స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయంలోని కళ్యాణ మండపంలో వేదోక్త అర్చకులు ఆశీర్వచనం ఇవ్వగా ఆలయ కార్యనిర్వహణ అధికారి కృష్ణ ప్రసాద్ స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్‌బాబు బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# త్వరితగతిన పనులను పూర్తి చేయాలి

**- అదనపు కలెక్టర్ మకరంద**

**కోరుట్ల, ప్రభాతవార్త:** పట్టణంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను అదనపు కలెక్టర్ మంద మకరంద మంగళవారం పర్యటించారు. ఈ సందర్భంగా పట్టణంలోని బస్తీ దవాఖాన, ప్రభుత్వ ఆస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేయనున్న డయాలసిస్ సెంటర్, అగ్రికల్చర్ మార్కెట్‌లో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్-నాన్ వెజ్ మార్కెట్, కంపోస్ట్ యార్డులను పర్యవేక్షంచారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ పట్టణంలో చేపడుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. అనంతరం పలు అభివృద్ధి పనులకు పలు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఎండి.అయాజ్, డిప్యూటీ డీఈఈ అభినయ్, డీటీసీపీఓ శ్రీనివాస్, ఏఈ లక్ష్మి, టీపీఎస్ రమ్య, మేనేజర్ శ్రీనివాస్, ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# బడుగు బలహీన వర్గాల వైద్యానికి ప్రభుత్వం అండ

**- జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్**



**జగిత్యాల రూరల్,ప్రభాతవార్త:** జగిత్యాల మండల పోరండ్ల గ్రామానికి చెందిన బోరే మనోహర్ ఇటీవల గడ్డి చుట్టే యంత్రంలో ప్రమాదవశాత్తు గాయపడి కుడిచేతిని కోల్పోగా విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కృత్రిమ చేయి నిమిత్తం సిఎం సహాయ నిధి ద్వారా 2 లక్షల ఎల్వోసిని వారి ఇంటివద్ద అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. గ్రామానికి చెందిన 7గురు లబ్దిదారులకు సిఎం సహాయనిధి ద్వారా మంజూరైన 1.70 లక్షల విలువగల చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే,పోరండ్ల మాజీ సర్పంచ్ సింగారాపు రాజన్న అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్. మండల పార్టీ అధ్యక్షులు బాల ముకుందం, ఎంపిపి రాజేంద్ర ప్రసాద్, రైతుబంధు సమితి కన్వీనర్ నక్కల రవీంధర్‌రెడ్డి, ఆరే రవి, ఎంపిటిసి ఆరే సౌజన్య, తిరుపతి, పడిగెల గంగారెడ్డి,తోట మహేష్‌పటేల్, నాగిరెడ్డి గంగారెడ్డి, మెడపట్ల శేఖర్, చిర్ర లక్ష్మణ్,మేదపట్ల రాజేష్,పోగల్ల మధు,బోరే నారాయణ, నక్క హరీష్,బొదనపు తిరుపతి,తోట జగన్,గొల్లపల్లి రవి,గొల్లపల్లి లింగయ్య, దేవి రాజలింగం,కముని రాజేష్,మంద తిరుపతిరెడ్డి, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించండి

**- టిపిటిఎఫ్ డైరీ ఆవిష్కరణలో అడిషనల్ కలెక్టర్**



**జగిత్యాల,ప్రభాతవార్త:** మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించే బాధ్యత గురువులపై ఉందని,అడిషనల్ కలెక్టర్ మంద మకరంద్ అన్నారు.మంగళవారం టిపిటిఎఫ్ ఆధ్వర్యంలో రూపొందించిన డైరీని అడిషనల్ కలెక్టర్ మకరంద్ తన కార్యాలయంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మకరంద్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని అన్నారు.అందుకు టిఎల్ఎం మెతడును,బోధన సామాగ్రిని వినియోగించి సులభంగా అర్థమయ్యేలా బోధించాలన్నారు.మన ఊరు మన బడి ఒక మంచి కార్యక్రమమని పనుల పురోగతిపై ఉపాధ్యాయుల ఆరాతీశారు. అనంతరం డిఈఓ జగన్మోహన్ రెడ్డి చేతుల మీదుగా టిపిటిఎఫ్ క్యాలెండర్ 2023 ఆవిష్కరింపజేశారు.ఈ కార్యక్రమంలో టిపిటిఎఫ్ సీనియర్ నాయకులు సూద రాజేంధర్ జగిత్యాల జిల్లా టిపిటిఎఫ్ అధ్యక్షులు బోగ రమేష్,ప్రధాన కార్యదర్శి కొక్కుల రామచంద్రం,రాష్ట్ర ఆడిట్ కమిటీ సభ్యులు గొడుగు రఘుపతి యాదవ్,జిల్లా ఉపాధ్యాక్షులు సిహెచ్‌వి సత్య ప్రకాష్,ఎడ్ల గోవర్ధన్,సంజీవరాణి జిల్లా కార్యదర్శులు రాచమల్ల మహేష్,ఎ.లక్ష్మి నర్సయ్య, వి.సుధాకర్,వివిధ మండలాల బాధ్యులు గండి రాజయ్య,చిర్నేని రాజిరెడ్డి, చింత మోహన్ ప్రసాద్,జొన్నల విజయ్ కుమార్, ఐల రఘుపతి,ఎండి ఫక్రుద్దీన్,కడారి ప్రకాష్, గాలిపల్లి చంద్రమౌళి, కొత్త రాంకుమార్, మిట్టపల్లి రాజశేఖర్, సంతోష్‌కుమార్, సలాముద్దీన్, అశోక్ ఆర్మూర్ భీమరాజు, చిలువేరి కృష్ణరాజన్, మారుతి, పొన్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.

# జపాన్‌లో నర్సింగ్ సిబ్బందిగా పని చేసేందుకు ఆసక్తి, అర్హత గల వారు పేర్లు నమోదు చేసుకోవాలి

**- జిల్లా ఉపాధి కల్పన అధికారి వై.తిరుపతి రావు**



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జపాన్‌లో నర్సింగ్ సిబ్బందిగా పని చేయడానికి ఆసక్తి, అర్హత గల వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలని జిల్లా ఉపాధి కల్పన అధికారి వై.తిరుపతి రావు ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ లిమిటెడ్ ద్వారా శిక్షణతోపాటు నియామకం కోసం ప్రత్యేక కార్యక్రమాన్ని ఈ నెల 4న వరంగల్‌లోని కాకతీయ మెడికల్ కళాశాల క్యాంపస్‌లో గల గవర్నమెంట్ కాలేజీ ఆఫ్ నర్సింగ్ మల్టీపర్పస్ కమ్యూనిటీ హాల్‌లో స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 22 నుంచి 35 సంవత్సరాల వయస్సు గల బీఎస్సీ నర్సింగ్ గ్రాడ్యూయేట్లు, జిఎన్ఎం డిప్లమా హోల్డర్లు ఈ నెల 4న ఉదయం 10గంటలకు వరంగల్‌లో నిర్వహించే స్క్రీనింగ్ పరీక్షకు హాజరు కావాలని తెలిపారు. ఎంపిక చేయబడిన అభ్యర్థులకు జపనీస్ భాషపై రెసిడెన్షియల్ శిక్షణ జపాన్‌లో పని చేసేందుకు అవసరమైన వృత్తి పరమైన నైపుణ్యాలు అందించబడుతాయని, విజయవంతమైన అభ్యర్థులు నెలకు 1.20 నుంచి 1.50లక్షలు సంపాదించవచ్చని తెలిపారు. ఇతర వివరాలకు టామ్ కామ్ హెచ్ఆర్ మెనేజర్ సెల్ నెంబర్ 9100798204, 9908830438లో సంప్రదించాలని సూచించారు.

# ఓసిపి 5 హఠావో... పబ్లిక్ బచావో

- కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖనిలో భారీ రాస్తారోకో
- నిలిచిపోయిన వాహనాలు - అరెస్ట్ చేసిన పోలీసులు
- దీక్షలతో టైంపాస్ చేస్తున్న ఎమ్మెల్యే చందర్ : కాంగ్రెస్ పార్టీ అభియోగం
- పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు మక్కాన్‌సింగ్‌తో సహా పలువురు కార్పొరేటర్లు







**గోదావరిఖని, ప్రభాతవార్త:** ఓసిపి 5 బ్లాస్టింగ్ ఆపాలి. ప్రజల ప్రాణాలు కాపాడాలని ప్రధానంగా డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో భారీ రాస్తారోకో నిర్వహించారు. రామగుండం కార్పొరేషన్ పరిధిలోని ముఖ్యంగా 12, 13 డివిజన్లతోపాటు పలు పట్టణ ప్రాంతాలలోని ప్రజలకు ఓపెన్‌కాస్ట్ 5 బ్లాస్టింగులు ప్రాణాంతకమయ్యాయని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఆరోపించారు. దాదాపు రెండు గంటలకు పైగా జరిగిన ఈ రాస్తారోకో నిర్వహించడం వల్ల ప్రజలు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బంది కలిగి ప్రధాన చౌరస్తా ఏరియాలో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. ఈ ధర్నా, రాస్తారోకో కార్యక్రమానికి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాజ్‌ఠాకూర్ మక్కాన్‌సింగ్ నాయకత్వం వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓసిపి గనులు గోదావరిఖని ప్రజా జీవితంపై ప్రభావం చూపుతున్నాయని అన్నారు.

**దీక్షలతో టైంపాస్ చేస్తున్న ఎమ్మెల్యే : రాజ్‌ఠాకూర్**

ఓసిపి 5 బ్లాస్టింగ్‌ల నుంచి ప్రజల ప్రాణాలు కాపాడాలని ఈ రోజు రామగుండం కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో ధర్నా కార్యక్రమం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ దీక్షలతో టైంపాస్ చేస్తున్నారని ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష ఉలు మక్కాన్‌సింగ్ అన్నారు. దమ్ముంటే బ్లాస్టింగ్‌లు ఆపి ప్రజలను సురక్షితంగా కాపాడాలని రాజ్‌ఠాకూర్ అన్నారు. 5వ ఇంక్లయిన్ ఓసిపి వల్ల ప్రతి రోజూ భూకంపాన్ని తలపించే పేలుళ్లతో ఇళ్లకు బీటలు వారుతూ ఇంటిలోని సామానులు చెల్లా చెదురవుతూ... దుమ్ము ధూళితో నిత్యం జనావాసాలను అస్తవ్యస్తం చేస్తున్న ఓసిపి 5 ప్రాజెక్టును వెంటనే నిలిపివేసి ప్రజల ప్రాణాలను, ఆస్తులను, ఈ ప్రాంతాన్ని కాలుష్యం నుంచి కాపాడాలని కోరారు. ఈ ప్రాంతం బొందలగడ్డగా మారుతున్న ఎమ్మెల్యే నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నాడని, తెరాసా నాయకులు వారి స్వలాభం కోసం ప్రజల ప్రాణాలను ఫణంగా పెడుతున్నారని, బ్లాస్టింగ్‌ల వల్ల ప్రజల ప్రాణాలు, ఆస్తులు నష్టమైన అనువంతైనా చలనం లేకుండా ప్రవర్తిస్తున్నారని అన్నారు. ఈ బ్లాస్టింగ్‌లను ఆపకపోతే తన ప్రాణాలను ఫణంగా పెట్టైనా సరే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ ఉద్యమం ఉధృతం చేస్తానని ధ్వజమెత్తారు. అనంతరం చౌరస్తా నుంచి ఓసిపి 5 ప్రాజెక్టుకు పాదయాత్రగా బయలుదేరిన రాజ్‌ఠాకూర్‌ను పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్పొరేటర్లు మహంకాళి స్వామి, బొంతల రాజేష్, ముస్తాఫణా, పెద్దెల్లి తేజస్విని ప్రకాష్, సీనియర్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులున్నారు.

# ప్రభుత్వభూముల్లో తవ్వి మట్టిని తరలిస్తున్న రియల్‌ఎస్టేట్ వ్యాపారులు

- కాలువభూమిని తవ్వటంతో ఆందోళనలో రైతులు
- పట్టించుకోని అధికారులు



**మంథని - ప్రభాతవార్త:** మంథని ప్రాంతంలోని రియల్‌ఎస్టేట్ వ్యాపారులు తమ భూములను చదును చేసుకునేందుకు గాను ప్రభుత్వభూములను ఎంపికచేసుకుని వాటిలో అక్రమంగా జెసిబిలతో మట్టిని తవ్వి వారి వెంచర్లలో పోసుకుంటున్నను వీరి ఆగడాలను అరికట్టేందుకు అధికారులు సుముఖత చూపకపోవటంతో రియల్‌ఎస్టేట్ వ్యాపారులు కోట్లల్లో సొమ్ముచేసుకుంటున్నారు. వివరాలు ఈవిధంగా ఉన్నాయి రియల్‌ఎస్టేట్ వ్యాపారులు తమ భూములను చదును చేసుకోవటానికి మండలంలోని మల్లేపల్లి గ్రామ శివారులో కన్నాల ప్రాజెక్టుకు అనుసంధానంగా ఉన్న సీతారాముల మాటుకాలువ మట్టిని అక్రమంగా గత రెండు రోజుల నుండి మంథనికి చెందిన రియల్‌ఎస్టేట్ వ్యాపారులు జెసిబిలు ట్రాక్టర్లు ఉపయోగించి మట్టిని తరలిస్తున్నారు. వీరి నిర్వాకంతోరైతులకు సాగునీరు అందించే కాలువకు గండిపడే ప్రమాదం ఏర్పడింది. ఇదే రీతిలో రియల్ వ్యాపారులు మంథని ప్రాంతంలో ఎక్కడ ప్రభుత్వ భూమి ఉంటే అక్కడ జెసిబితో తవ్వకాలు సాగిస్తూ మట్టిని తరలిస్తున్నారు. ఈ అక్రమ మట్టి తరలింపు విషయంపైన సంబంధిత అధికారుల దృష్టికి వెళ్లినప్పటికి వారిపైన రాజకీయ ఒత్తిడిల మూలంగా అధికారులు అక్రమార్కులపైన చర్యలు తీసుకోలేక పోతున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. మల్లెపల్లి వద్ద ఉన్న ప్రధాన కాలువగట్టును జెసిబితో మట్టిని తీయటం విషయంలో ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం లేకపోవటంతో ఇది మా పరిధిలోకి రాదు అంటూ అందరు తప్పించుకుంటున్నారని రైతులు ఆరోపించారు. దీనితో రియల్ వ్యాపారులు వారు ఆడింది ఆట పాడింది పాటగా సాగుతుంది. ఇక్కడ కాలువను ఆనుకొని మట్టిని తవ్వటం మూలంగా వర్షాకాలంలో నీటి ప్రవాహంతో కాలువకు గండిపడే ప్రమాదం ఏర్పడుతుందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇక్కడి నుండి గత రెండు రోజుల నుండి అక్రమంగా మట్టిని తరలిస్తున్నను అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాగా రియల్ ఎస్టేట్ వ్యాపారులతో రైతులు కుమ్మక్కు కావటంతోనే అధికారులు ఏలాంటి చర్యలు తీసుకోవటం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. ఇంతే కాకుండా కాలువ మట్టిని తీయటంతో ఈ ప్రాంతం కబ్జాకుగురయ్యే ప్రమాదం ఉందని వాపోతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో రైతులు సంబంధిత కార్యాలయాల వద్ద ఆందోళన చేపట్టుతామని వారు హెచ్చరించారు. అదేవిదంగా ప్రధాన కాలువను తవ్వి అక్రమంగా మట్టిని తవ్విన జెసిబిని మట్టిని తరలించిన ట్రాక్టర్లను సంబంధిత రియల్‌ఎస్టేట్ వ్యాపారులపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.



# తరలింపు పనులు త్వరగా పూర్తి చేయాలి



**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:** ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్ తరలింపు పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆర్జీ 2 జిఎం ఎ.మనోహర్ ఆదేశించారు. మంగళవారం ఆయన ఓసిపి 3 బేస్ వర్క్‌షాప్‌ను సందర్శించారు. ఓబి డంప్ యార్డ్ కోసం పాత బేస్ వర్క్‌షాప్‌ను కృషి భవన్ వద్ద నూతనంగా నిర్మించిన బేస్ వర్క్‌షాప్‌కు తరలింపులో భాగంగా పనులపై ఆరా తీసి 10 రోజులలో షిఫ్టింగ్ పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికార ఉలను ఆదేశించారు. వారి వెంట ప్రాజెక్ట్ అధికారి జి.మోహన్ రెడ్డి, ప్రాజెక్ట్ ఇంజనీర్ దుర్గాప్రసాద్, బేస్ వర్క్‌షాప్ ఇన్‌ఛార్జి రామక్రిష్ణ, సీనియర్ సెక్యూరిటీ అధికారి పి.వి.రమణ, ఇతర అధికారులున్నారు.

## గ్రామ పంచాయతీ నిధుల దుర్వినియోగం పై విచారణ

- పంచాయతీ రికార్డులన్నీ సీజ్,స్వాధీనం - జిల్లా కలెక్టర్‌కు విచారణ నివేదిక
- స్థానికుల ఫిర్యాదుతో కదిలిన అధికారులు - ఎంపీవో రాజు



**కోనరావుపేట,ప్రభాతవార్త:** గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన నిధుల దుర్వినియోగం పై అందిన ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు ఎంపీవో రాజు తెలిపారు. మంగళవారం కోనరావుపేట మండలం సుద్దాల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి,పంచాయతీ కార్యదర్శి అభిలాష్‌ను పంచాయతీ ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులు, వాటి రికార్డులు, ఖర్చుల పై విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజావాణిలో స్థానికులు మాజీ సర్పంచ్ కచ్చకాయల బాలరాజు,ఉప్పుల గంగయ్య,సుంకరి పర్శరాములు,బుర్ర రమేష్, నీరటి సురేష్,నీరటి రవిలు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతికి ఫిర్యాదు చేయడంతో, కలెక్టర్ ఆదేశాలతో పంచాయతీలో విచారణ చేపట్టడం జరిగిందన్నారు. వారు ఫిర్యాదు చేసిన అంశాలల్లో పంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించే వాటర్ ప్లాంట్‌కు సంబందించిన ఆధాయ వ్యయాలు మూడేళ్లగా ఎస్టీవోలో జమ చేయడం లేదని, సర్పంచ్,కార్యదర్శులు రికార్డులు చేయకుండానే నిధులు తీసుకున్నారని ఆరోపించారని అన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణంలో లలు అడ్వాన్స్ తీసుకోని, కట్టుకునేవారికి ఇవ్వకుండా వీరే సొంతానికి వాడుకున్నారని ఫిర్యాదు చేశారన్నారు.సశ్మానవాటిక పనులు పూర్తికాకుండానే బిల్లుల తీసుకున్నారని, అదేవిధంగా పల్లెప్రకృతి వనం ఏర్పాటు కోసం 250 మొక్కలు నాటి, వాటిని ధ్వంసం చేసి, తిరిగి వాటి స్థానంలో కొత్తవి ఏర్పాటు చేశారని ఫిర్యాదు చేశారని అన్నారు.బోరు మోటర్లు, వీధి లైట్ల పేరిట నిధులు కాజేశారని, శ్రీ చెన్నకేశస్వామి ఆలయం, ఎస్సీ కాలనీలో బోరు చెడిపోయిన ఇప్పటి వరకు మరమ్మతులు చేయించలేరని, అసైన్డ్ భూమిలో పెట్రోల్ బంక్ నిర్మాణానికి అక్రమంగా అనుమతులు ఇచ్చారని ఫిర్యాదు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ విచారణలో పూర్తి స్థాయి నివేదికను జిల్లా కలెక్టర్‌కు అందజేస్తామని అన్నారు. అదేవిధంగా గ్రామ పంచాయతీ రికార్డులన్నీ స్వాధీనం చేసుకున్నామని, ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు తదుపరి చర్యలు తీసుకుంటామని ఎంపీవో రాజు తెలిపారు. ఈ విచారణలో సర్పంచ్ ఉప్పుల దేవలక్ష్మి,కార్యదర్శి అభిలాష్, ఫిర్యాదు దారులు బాలరాజు, గంగయ్య,పర్శరాములు,రవి,సురేష్‌లు ఉన్నారు.

## మడిపల్లిలో అమెరికా వైద్య బృందం ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం

- అమెరికా వైద్యులచే నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు వినియోగించుకోవాలి
- అమెరికా వైద్యులు డాక్టర్ నేరేళ్ళ దామోదర్



**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:** బుధవారం జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో అమెరికా వైద్యులు అందిస్తున్న ఉచిత వైద్య సేవలను మడిపల్లి గ్రామ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అమెరికా వైద్యులు డాక్టర్ నేరేళ్ళ దామోదర్ అన్నారు. జమ్మికుంట మండలంలోని మడిపల్లి గ్రామంలో భారత దేశ మూలానికి చెందిన అమెరికా వైద్యుల సంఘం గ్రామీణ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో భాగంగా భారతదేశంలో గ్రామ దత్తత పథకం కింద 61వ గ్రామంగా మడిపల్లి గ్రామం ఎంపికైందని ఆయన తెలిపారు. మడిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అమెరికా వైద్యుల బృందంచే ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. అమెరికా వైద్యులు డాక్టర్ నేరేళ్ళ దామోదర్ తల్లిదండ్రులు స్వర్గీయ నేరేళ్ళ రాధమ్మ - రామస్వామి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్న ఈ వైద్య శిబిరంలో మధుమేహం, రక్తపోటు, కొలెస్ట్రాల్, మూత్రపిండాల సమస్యలు, రక్తహీనత, ఉబకాయం, ఆక్సిజన్ కొరత, హెచ్‌బి ఏ1సి, డిపి, సిబిసి, లిపిడ్ ప్రొఫైల్, క్రియాటినిస్, పల్స్ ఆక్సిమెట్రీ, ఎత్తు, బరువు, ఆర్థోపెటిక్, అనేక ఆరోగ్య సంరక్షణ పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆరోగ్య సమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు ఈ వైద్య శిబిరంలో అమెరికా వైద్యుల బృందం అందిస్తున్న ఉచిత వైద్య సేవలను వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అమెరికా వైద్యుడు డాక్టర్ నేరేళ్ళ దామోదర్, ఎండి అమెరికా వైద్యుల బృందం, ఇతర స్థానిక వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన టీఎల్ఎం మేళా

## - బోధనాభ్యాసన సామాగ్రిని ఉపాధ్యాయులే స్వయంగా తయారు చేయడం అభినందనీయం
## - జడ్పీటీసీ గుండం నర్సయ్య



ముస్తాబాద్, ప్రభాతవార్త :

మండల కేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మండల స్థాయి బోధనాభ్యాసన సామాగ్రి (టిఎల్ఎం) మేళాను మండల తొలిమెట్టు నోడల్ అధికారి భూక్య విఠల్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జడ్పిటిసి గుండం నర్సయ్య కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ చదువులో వెనుకబడిన విద్యార్థుల కోసం ఈ కార్యక్రమాన్ని రూపొందించడం స్వయంగా ఉపాధ్యాయులే బోధనాభ్యాసన సామాగ్రిని తయారు చేయడం అభినందనీయమన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు మంచి చదువునందించాలనే సదుద్దేశ్యంతో మన ఊరు మన బడి కార్యక్రమాన్ని రూపొందించి అందుకు అనుగుణంగా ముందుకు వెళ్తున్నామని గుర్తు చేశారు. ఎంపీపీ జనగామ శరత్‌రావు మాట్లాడుతూ ఈ మేళాలో ప్రదర్శింపబడిన బోధనాభ్యాసన సామాగ్రి ఎంతో కష్టపడి ఇష్టంగా ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు తయారు చేసినట్లు సామాగ్రిని చూస్తేనే అర్థమవుతుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న తొలిమెట్టు కార్యక్రమానికి ఈ బోధనాభ్యాసన సామాగ్రి ఎంతో ఉపకరిస్తుందని అన్నారు. ఈ సమస్యకు పరిష్కారం చూపించాలని ప్రభుత్వం తొలిమెట్టు కార్యక్రమాన్ని ప్రారంభించిందని అందులో భాగంగా సులభంగా విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో బోధించడానికి తగిన బోధనాభ్యాసన సామాగ్రి అవసరమని భావించి మండలంలోని ప్రాథమిక, ప్రాథమి కోన్నత పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయులు స్వయంగా ఈ సామాగ్రిని తయారు చేయడం జరిగిందని కార్యక్రమ అతిథులకు తెలిపారు. ఇలా తయారు చేసిన బోధనాభ్యాసన సామాగ్రిని మూడు నాలుగవ తేదీన టిఎల్ఎం మేళా పేరిట రెండు రోజులు మేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నీర్ల రమాదేవి, సర్పంచ్ గాండ్ల సుమతి, మండల రైతుబంధు అధ్యక్షులు కల్వకుంట్ల గోపాల్‌రావు, సెస్ డైరెక్టర్ సందుపట్ల అంజిరెడ్డి, మాజీ ఉపసర్పంచ్ కొండ శ్రీనివాస్‌గౌడ్, స్కూల్ కాంప్లెక్స్ పోతుగల్ ప్రధానోపాధ్యాయులు రాధాకిషన్‌రావు, స్కూల్ కాంప్లెక్స్ గూడెం ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఏఎంఓ శైలజ, వివివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ఎంఆర్‌సి సిబ్బంది శ్రీకాంత్‌రెడ్డి, రాజేందర్, సాయి తదితరులు పాల్గొన్నారు.

# మహిళలందరికీ సావిత్రిబాయి పూలే ఆదర్శం

## - ఎంపీడీవో నీర్ల రమాదేవి

ముస్తాబాద్, ప్రభాతవార్త :




మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కుర్ర రాకేష్ ఆధ్వర్యంలో స్పెషల్ ఆఫీసర్ శ్రీలత సమక్షంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరై ఎంపీడీవో నీర్ల రమాదేవి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ అట్టడుగు వర్గాల మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి ఆ సమాజపు కట్టుబాట్లను బ్రాహ్మణవాద సాంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశంలో బహుజనులకు మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా పీడిత ప్రజలకోసం ముఖ్యంగా స్త్రీల విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణిగా నేటి మహిళలందరికీ సావిత్రిబాయిపూలే ఆదర్శమని ఎంపీడీవో రమాదేవి అన్నారు. తన జీవితం గురించి తన పోరాటాల గురించి తను పడ్డ అవమానాల గురించి ఎంత చెప్పినా తక్కువేనని సమాజ అభివృద్ధి కోసం తాను చేసిన పోరాట ఫలితమే ఈరోజు మహిళా ఉపాధ్యాయురాళ్ళుగా మీ ముందు ఉన్న ఈ టీచర్లే అందుకు ఒక ఉదాహరణ అని అన్నారు. కాబట్టి తను చూపిన బాటలో మనమంతా నడవాలని విద్యార్థులుగా మీ భవిష్యత్తులో సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని విద్యార్థులకు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్ మాట్లాడుతూ అణగారిన వర్గాల బిడ్డ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలకు పిలవగానే హాజరైన ఎంపీడీవో రమాదేవికి కార్యక్రమానికి సహకరించిన స్పెషల్ ఆఫీసర్ శ్రీలతకు కేజీబీవీ సిబ్బంది అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఉపాధ్యాయురాళ్ళు హైమావతి ఆశాజ్యోతి, స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే ఆశయ సాధన కోసం పాటుపడాలి

## - సిపిఎం మండల కార్యదర్శి కోడం రమణ

తంగళపల్లి, ప్రభాతవార్త :



భారతదేశ తొలి అక్షరాస్యురాలు, ఉపాధ్యాయురాలు, సామాజిక విప్లవకారిణి సావిత్రిబాయి పూలే 192వ జయంతిని పురస్కరించుకొని సిపిఎం పార్టీ తంగళపల్లి మండల కమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ తంగళపల్లి మండల కార్యదర్శి కోడం రమణ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 సంవత్సరం జనవరి 3వ తేదీన మహారాష్ట్రలోని నయాగావ్ గ్రామంలో జన్మించడం జరిగిందని ఆమె తన తొమ్మిదవ యేటనే అభ్యుదయవాది గొప్ప సంఘసంస్కర్త అయినటువంటి మహాత్మా జ్యోతిరావు పూలేను వివాహమాడిందని, ఆయన ప్రోద్బలంతో భారతదేశంలోని మొట్టమొదటి అక్షరాస్యులుగా చదువు నేర్చుకుని మహిళలకు కూడా విద్యను అందించేందుకు ఎంతో కృషిచేయడం జరిగిందన్నారు. ఎన్ని ఆటంకాలు ఎదురైనా మొక్కవోని దీక్షతో పాఠశాలలను ప్రారంభించి మహిళలకు విద్యను అభ్యసించడం జరిగిందన్నారు. అదేవిధంగా అంటరానితనం అసమానతలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు, సేవా కార్యక్రమాలను కూడా చేపట్టిన గొప్ప సామాజిక విప్లవకారిని అని కొనియాడారు. నేటి ప్రజానీకం ముఖ్యంగా మహిళలు ఆమె ఆశయ సాధన కోసం పాటుపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు మోర అజయ్, గోవిందు లక్ష్మణ్, కృష్ణవేణి, కవిత, శ్రీనివాస్, రాజమల్లు, రమేష్ చంద్ర, శంకర్, హరిదాసు తదితరులు పాల్గొన్నారు.

# శుభోదయ విద్యార్థుల ప్రభంజనం

తంగళపల్లి, ప్రభాతవార్త :



జిల్లా సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయుల వేదిక మరియు ఆర్‌జిరావు ఎడ్యూకేషన్ ట్రస్ట్ సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన మండల స్థాయి సాంఘీకశాస్త్ర ప్రతిభ పరీక్షల్లో శుభోదయ విద్యార్థులు మొదటి మూడు స్థానాల్లో నిలిచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. మొదటి స్థానంలో కె.రచన, రెండవ స్థానంలో పి.శివాని, మూడవ స్థానంలో వి.శ్రీనిత నిలిచారు. జిల్లా స్థాయికి ఎంపికైన విద్యార్థులను డిఈవో రాధాకిషన్ అభినందించి ప్రశంసా పత్రాలు అందజేశారు.

# మంత్రి ప్రశాంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన నేతలు

రుద్రంగి, ప్రభాతవార్త :




మంత్రి ప్రశాంత్‌రెడ్డికి రుద్రంగి మండలం మానాల ప్రజాప్రతినిధులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం వేల్పూర్‌లోని ప్రశాంత్‌రెడ్డి నివాసంలో మండల అధ్యక్షుడు దెగావత్ తిరుపతి, వైస్ ఎంపీపీ పీసరి భూమయ్యతో పాటు రుద్రంగి ఎఎంసి డైరెక్టర్ శ్యామ్ సుందర్, మాజీ వైస్ ఎంపీపీ బాధనవేని రాజారాం కలిసి ప్రశాంత్‌రెడ్డికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మానాల సర్పంచులు గుగులోత్ మోహన్, గుగులోత్ మంగీలాల్, మాలోత్ రమణయ్య, గజన్‌లాల్, గుగులోత్ మోహన్, కోడూరి రమేష్, విడిసి మాజీ చైర్మన్ లక్కాకుల రమేష్, ఇండ్ల లస్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# నిరుపేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న కళ్యాణలక్ష్మి

## - ఎంపీపీ బైరగోని లావణ్య

చందుర్తి, ప్రభాతవార్త :



నిరుపేదల జీవితాల్లో కళ్యాణలక్ష్మి వెలు గులు నింపు తుందని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్ అన్నారు. జడ్పిటిసి నాగం కుమార్‌తో కలిసి చందుర్తి మండల కేంద్రంలో శుక్రవారం 52 మందికి కళ్యాణలక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ నిరుపేదలను ఆదుకునేందుకు కళ్యాణలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. కళ్యాణలక్ష్మి కానుకతో నిరుపేదలు ఆర్థికంగా ముందుకు సాగుతున్నారన్నారు. తెలంగాణ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, సింగిల్విండో చైర్మన్లు కిషన్‌రావు, తిప్పని శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, తహసీల్దార్ మజీద్, డిప్యూటీ తహసీల్దార్ గోపాల్, అన్ని గ్రామాల సర్పంచులు, ఎంపిటిసిలు, కళ్యాణలక్ష్మి లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థులకు వరం

చందుర్తి, ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన తొలిమెట్టు కార్యక్రమం విద్యార్థులకు ఎంతో దోహదపడుతుందని చందుర్తి ఎంపీపీ బైరగోని లావణ్య రమేష్, జడ్పీటీసీ నాగం కుమార్‌లు అన్నారు. చందుర్తి మండల కేంద్రంలో మండల స్థాయి బోధనా అభ్యసన సామాగ్రి మేళాను మంగళవారం నిర్వహించారు. ఈ మేళాను ఎంపీపీ బైరగోని లావణ్య, జడ్పిటిసి నాగం కుమార్‌తో పాటు మండల ప్రజాప్రతినిధులు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక విద్యను బలోపేతం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తొలిమెట్టు కార్యక్రమంలో భాగంగా టిఎల్ఎం నిర్వహిస్తోందని, ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందిస్తూ విద్యార్థులకు అభ్యసనం పట్ల మక్కువ పెంచడానికి టిఎల్ఎం ఎంతో దోహదపడుతుందన్నారు. బట్టి పద్ధతికి స్వస్తి చెప్పి ప్రయోగాత్మక బోధనకు ఇది ఎంతో దోహదపడుతుందన్నారు. ఉపాధ్యాయులంతా అంకితభావంతో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధికి కృషిచేయాలన్నారు. ఇందులో భాగంగా ఆహ్లాదకరమైన వాతావరణం సృష్టించడానికి బోధనాభ్యాస సామాగ్రిని వాడుతూ విద్యార్థుల్లో మానసిక, శారీరక ఒత్తిడిని తగ్గించాలన్నారు. ఈ కార్యక్రమంలో సింగిల్విండో చైర్మన్లు తిప్పని శ్రీనివాస్, కిషన్‌రావు, సెస్ డైరెక్టర్ పొన్నాల శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ ఏనుగుల శ్రీనివాస్, కోఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తిరుపతి, మల్లారెడ్డి, అంబటి శంకర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## బావిలో పూడిక తీస్తుండగా తెగిన క్రేన్ బకెట్

### -- ఇద్దరికి గాయాలు

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
బావిలో పూడిక తీస్తుండగా క్రేన్ బకెట్ తెగింది. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డారు. ఈ ఘటన మండలంలోని మన్నెంపల్లి గ్రామంలో



మంగళవారం జరిగింది. ఎల్ఎండీ ఎస్ఐ ప్రమోద్ రెడ్డి తెలిసిన వివరాల ప్రకారం.... గ్రామానికి చెందిన ఖమ్మం మల్లయ్యకు చెందిన బావి పూడిక పని చేస్తున్నారు. రోజువారీ పనిలో భాగంగా ఉదయం బావిలోకి దిగుతుండగా క్రేన్ వైర్ తెగి గ్రామానికి చెందిన బీనపల్లి రాజు, దామ అంజయ్య బావిలో పడ్డారు. వీరికి తీవ్ర గాయాలు కాగా 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి పంపించడం జరిగింది. ఈ ఘటనపై దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## కాకతీయ కాలువలో గుర్తు తెలియని శవం

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



మండలంలోని ఎల్ఎండీ కాలనీ సమీపంలోని కాకతీయ కాలువలో మంగళవారం గుర్తు తెలియని వ్యక్తి శవాన్ని స్థానికులు గుర్తించారు. ఈ మేరకు ఎల్ఎండీ పోలీసులకు సమాచారం అందించారు. వారు ఘటన స్థలానికి చేరుకుని జాలర్ల సాయంతో మృతదేహాన్ని బయటకు తీయించారు. అతడి వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదు. మృతుడి వయసు 55 నుంచి 60 ఏళ్ళు ఉంటుందని ఎస్ఐ ప్రమోద్ రెడ్డి తెలిపారు. ఐదు అడుగుల ఎత్తు, చామన ఛాయ రంగు, తెల్ల వెంట్రుకలు, ఎరుపు కలర్ షర్ట్‌పై నిలువు, నలుపు, తెలుపు గీతలు కలిగి ఉండి నలుపు కలర్ ప్యాంటు ధరించి ఉన్నాడని వివరించారు. ఆచూకీ తెలిసిన వారు గుర్తుపట్టేవారు ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సూచించారు. మృతదేహాన్ని కరీంనగర్ జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు.

## గండ్రపల్లి అభిమాన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:**
జమ్మికుంట పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో గండ్రపల్లి అభిమాన సంఘం నూతన సంవత్సర క్యాలెండర్ ను ఏసిపి వెంకట్ రెడ్డి జమ్మికుంట సిఐ రామచందర్ రావు, ఎస్ఐ యూనిస్ అహ్మద్ ఖాన్ చేతుల మీదుగా క్యాలెండర్ ఆవిష్కరించారు. హుజురాబాద్ ఏసిపి వెంకట్ రెడ్డి, సిఐ రామచందర్ రావు మాట్లాడుతూ... మంచి కార్యక్రమాలు చేస్తున్నారని అభినందించారు. మీ టీం ఇంకా ఇలాగే సేవలు అందించాలని, నిరుపేదలకు ఇంకా సేవలు అందించాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు గాదె ప్రభాకర్ పటేల్, కమిటి సభ్యులు మ్యాక నిఖిల్, ఒర్సు నవీన్, జస్వంత్, గుంటి అనిల్, రాకేష్, ఉదయ్ కిరణ్, రామారావు, దినేష్ పటేల్ తదితరులు పాల్గొన్నారు.




## తెలంగాణ టీచర్స్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
తెలంగాణ టీచర్స్ యూనియన్ జమ్మికుంట మండల శాఖ అధ్యక్షులు దేవోజు నాగరాజు ఆధ్వర్యంలో 2023 సంవత్సరం తెలంగాణ టీచర్స్



యూనియన్ క్యాలెండర్‌ను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జమ్మికుంటలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ ఆఫీసర్ సమ్మయ్య, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆకుల సదానందం, జిల్లా శాఖ అధ్యక్షులు పోలంపల్లి ఆదర్శన్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు తాళ్ళ తిరుపతి, జిల్లా కార్యదర్శి ఏ. వేణుగోపాల్, మండల బాధ్యులు భూక్య తిరుపతి, రావపల్లి సరిత, సారంగం, నగేష్, తోట వేణుగోపాల్, ఉపాధ్యాయులు ఉమాదేవి, మీనాక్షి, సునీత, పద్మ, యేసుమణి, శారద, సుజాత, విజయ, టేకుల శైలజ, స్వరూప రాణి, సదానందం, చంద్రశేఖర్ రెడ్డి, అంజని, బాబు, కౌసల్య, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ బోధనా అభ్యసన సామాగ్రి మేళా

**జమ్మికుంట, ప్రభాత వార్త:**
జమ్మికుంట మండలంలోని బాలుర ఉన్నత పాఠశాల జమ్మికుంట ఆవరణ యందు మంగళవారం బోధనా అభ్యసన సామాగ్రి మేళ మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కరీంనగర్ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల



విజయ గణపతి హజరై మాట్లాడుతూ.... ఉపాధ్యాయులు వినూత్న నైపుణ్యాలతో సామాగ్రిని అద్భుతంగా తయారు చేయడం అభినందనీయమని కొనియాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యనభ్యసించే పేద విద్యార్థులకు ఇలాంటి సామాగ్రి ఉపయోగపడుతుందని ఆమె తెలిపారు. అనంతరం మండల విద్యాధికారి విడపు శ్రీనివాస్ మాట్లాడుతూ.... ప్రాథమిక స్థాయిలో నిర్దేశించిన సామర్థ్యాలను సాధించడానికి బోధన అభ్యసన సామాగ్రి ముందంజలో ఉంటుందని, ఉపాధ్యాయులు ఇలాంటి వాటిని క్షేత్రస్థాయిలో పూర్తిస్థాయిలో వినియోగించాలని తెలిపారు. ఉపాధ్యాయులు ప్రదర్శించిన అభ్యసన సామాగ్రి పలువురిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సమ్మయ్య, మండల తహశీల్దార్ రాజేశ్వరి, మండల ఎంపిడిఓ సతీష్ కుమార్, ఎఫ్ఎల్ఎన్ మండల నోడల్ అధికారి వీర సమ్మయ్య, కాంప్లెక్స్ నోడల్ అధికారులు ఆకుల సదానందం, కేపి నరేందర్ రావు, కాత్యాయని, ఆర్పీలు దేవేందర్, రాసపల్లి సరిత, రొంటాల సంపత్, శ్యామ్, సమన్వయ కర్త తాళ్ల తిరుపతి, మండలంలోని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో కౌలు రైతు మృతి

### -- గూడెం గ్రామంలో విషాదం

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం గూడెం గ్రామానికి చెందిన కౌలు రైతు, ఒగ్గు కథ కళాకారుడు వీరముష్టి సంపత్ (40) మంగళవారం మొక్కజొన్న చేనుకు నీరు కట్టే నేపథ్యంలో విద్యుత్ షాక్‌కి గురై అక్కడికక్కడే మృతి చెందాడు.



కాగా సంపత్‌కు భార్య, కుమారుడు (11), కుమార్తె (8) లు ఉన్నారు. బాధిత కుటుంబాన్ని, పిల్లల చదువుల పరంగా ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరారు. సంపత్ భార్య, పిల్లలు విలపిస్తున్న తీరు అందర్ని కలిచివేసింది. మరణ వార్త తెలియడంతో గ్రామంలో విషాద ఛాయలు అలముకున్నాయి. మృతుని భార్య స్వప్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోత్కపల్లి ఎస్ఐ మహేందర్ కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సిడిపిఓ పరీక్ష అభ్యర్థుల ఆందోళన

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**
తిమ్మాపూర్ మండలంలోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాల ఎదుట



మంగళవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ అధికారుల పరీక్ష అభ్యర్థులు ఆందోళన చేశారు. పరీక్ష సమయం ఉదయం 10 గంటల నుంచి 12.30 గంటల వరకు ఉండగా 8.30 నుంచి 9.15 వరకు అభ్యర్థులను అనుమతిస్తామనేది నిబంధన. 9.15 తర్వాత గేట్లు క్లోజ్ చేసినట్లు టీఎస్‌పిఎస్‌సి అధికారులు చెబుతున్నారు. కానీ నిర్ణీత సమయంలోపే మేము వచ్చిన అధికారులు కావాలనే ఇలా చేశారని అభ్యర్థులు ఆరోపించారు.

## ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి

**పెంబి,ప్రభాతవార్త :** అనగారిన వర్గాల అక్షర ద్వీపం మహిళల చదువు , స్వేచ్ఛ సమానత్వానికి జీవితాన్ని అంకిత చేసిన భారత దేశ మొదటి మహిళ ఉపాధ్యాయులురాలు సావిత్రిబాయి పూలే జయంతిని పెంబి మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు గోదూరి బర్దయ్య, టీపివైఎస్ ప్రచార కార్యదర్శి మల్లేపెల్లి స్వామి,ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి తొడసం శంబు, రాజశేఖర్, శేఖర్, రమేష్, మహిళలు, తదితరులు పాల్గొన్నారు.



## పురుగుల మందు తాగి వ్యక్తి ఆత్మహత్య

**ఓదెల, ప్రభాత వార్త:**
ఓదెల మండలం కొలనూర్ గ్రామంలో గిట్ల మహేష్ రెడ్డి(28) తండ్రి రాఘవ రెడ్డి మంగళవారం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. వివరాల ప్రకారం..... మృతుడు చిన్నతనం నుంచి ఫిట్స్ వ్యాధితో బాధపడుతూ వైద్యం చేయించుకున్న నయం కాకపోవడంతో మానసికంగా కృంగిపోయి జీవితంపై విరక్తి చెంది పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి రాఘవ రెడ్డి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్ఐ ఏ. మహేందర్ తెలిపారు.



# బాసర బంద్ విజయవంతం

### -హిందూ దేవతల జోలికి వస్తే సంఘటితంగా తిరగబడాలి
### - ఎంపీ సోయం బాపురావు

ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:

హిందూ మతాన్ని దేవతలను కించపర్చే దుర్మార్గులను భరతం పట్టేందుకు ప్రతి ఒక్కరూ సంఘటితంగా ముందుకు రావాలని, బైరి నరేష్ రాజేశ్‌లపై పీడీ యాక్ట్ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని ఆదిలాబాద్ పార్లమెంట్ సభ్యుడు సోయంబాపురావు డిమాండన చేశారు. చదువుల తల్లి బాసర సరస్వతీ దేవి అమ్మవారిని సభ్య సమాజం తలదించుకునేలా కించపర్చిన రాజేశ్ అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం బాసర కేంద్రంలో బంద్ సంపూర్ణంగా ముగిసింది. బాసర ఆలయ అర్చకులు, దేవస్థానం కమిటీ సభ్యులు, హిందూ వాహిని, బాసర గ్రామ కమిటీ ఆధ్వర్యంలో రాజేశ్ వ్యాఖ్యలను నిరసిస్తూ బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఎంపీ సోయంబాపురావు ఆదిలాబాద్‌లో మీడియాతో మాట్లాడుతూ నాస్తిక సంఘ పేరిట కొందరు దుర్మార్గులు మెజారిటీ హిందూ మతాన్ని, హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా నోటికి వచ్చి



నట్లు బహిరంగంగా మాట్లా డడం దుర్మార్గానికి పరా కాష్టగా పేర్కొన్నారు. ఇలాంటి వ్యక్తులను సమాజం నుంచి వెలివే యాలని, ఉన్నత చదు వులు చదివి సమాజానికి ఎలాంటి ప్రయోజనం చేకూర్చకుండా అవహేళనగా అసభ్య కరంగా మాట్లాడుతూ అందరి మనో భావాలను దెబ్బతీస్తున్నారని ఇలాంటి వ్యక్తులకు కేసీఆర్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని విమర్శించారు. తగిన సమయంలో వారికి గుణపాఠం చెబుతామని స్పష్టం చేశారు.

**త్వరలో పిట్ లైన్ పనులు ప్రారంభం..**

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రైల్వే స్టేషన్ సమీపంలోని 18కోట్ల నిధులతో త్వరలో పిట్‌లైన్ పనులు ప్రారంభిస్తామని ఎంపీ సోయంబాపు రావు ఈసందర్భంగా తెలిపారు. గతంలో కేంద్ర మంత్రి పీయూష్ గోయల్, ప్రధాని నరేంద్ర మోడీలకు కలిసి ఆదిలాబాద్ జిల్లా సమస్యలను విన్నవించగా రైల్వే లైన్ ఆధునీకరణ, పిట్‌లైన్ పనులకు మోక్షం కలిగిందని జిల్లా కేంద్రం నుంచి మహారాష్ట్రకు, ముంబై, నాగపూర్‌తో పాటు ఇతర రాష్ట్రాలకు కొత్త రైలు నడిచే అవకాశం ఉందన్నారు. జిల్లా ప్రజలకు రవాణ సౌకర్యం మరింత మెరుగుపడనుందని తెలిపారు. ప్రభుత్వం తన వాటా ఇవ్వడానికి ముందుకు రావడం లేదని కేసీఆర్ ప్రభుత్వం వెంటనే ఈవిషయంలో దృష్టి సారించాలని సోయం బాపురావు అన్నారు.

# ఆదిలాబాద్ వార్త

## అణగారిన వర్గాల విద్యా ప్రదాత సావిత్రిభాయి పూలే

### -అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సర్కాలే శివాజీ

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



స్త్రీ హక్కుల కోసం, నిరంతరం అక్షర పోరాటం మహానియురాలు సావిత్రిభాయి పూలే అని అంబేద్కర్ మెమోరియల్ అసోసియేషన్ మండల అధ్యక్షుడు సర్కాలే శివాజీ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో సావిత్రిభాయి పూలే 192 జయంతిని బహుజన సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా పలువురు సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో నియోజక వర్గ భీం ఆర్మీ అధ్యక్షుడు పరత్వాగ్ దత్త, మండల అధ్యక్షుడు సూర్యవంశీ ఉత్తం, మాజీ సర్పంచ్ కొరేంగ సుంకట్‌రావ్, మాజీ ఎంపీటీసీ సత్యానంద్, వార్డు మెంబర్ నాగరాజు, జడ్పీ పాఠశాల చైర్మన్ కాంబ్లే బాపురావు, స్వేరోస్ జిల్లా నాయకుడు జి భారత్, సామాజిక కార్యకర్తలు ఎండి జునెద్, ఎండి జహీర్ దిలీప్ మోరే, మస్కే రాజవర్దన్, కాలే శివాజీ, విక్రమ్, విజయ్, అతిశ్, సూరజ్,భాస్కర్ పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఉట్నూర్, ప్రభాతవార్త:



వ్యక్తిత్వంతో సమకాలీన, సమాజాన్ని ప్రభావితం చేసి, ప్రేమ అంకితభావం, కర్త్య దీక్షలతో ప్రజలు మనసును గెలుచుకున్న సావిత్రిబాయి అని బండి విజయ్, కలాంకర్ బ్రిజ్ లాల్, కాంబ్లే ప్రజ్ఞశీల్ కొనియాడారు. మంగళవారం సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బేరిగేడి మనోహర్, కొల్లూరి స్వామి, నాతరీ రమేశ్, జెల్ల ప్రకాష్, కొత్తపల్లి గంగేష్ పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును పరామర్శించిన బంజారా యువసేన జిల్లా అధ్యక్షులు

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఎమ్మెల్యే సోదరుడు మృతి చెందారు. ఈవిషయం తెలుసుకున్న బంజార యువసేన జిల్లా అధ్యక్షులు రాథోడ్ సంజీవ్ నాయక్ ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును కలిసి చనిపోవడానికి గల కారణాలను తెలుసుకొన్ని వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి వెంట రాథోడ్ పరుశురాం, గోర్ బోలి బంజార రాష్ట్ర నాయకులు చవాన్ దయానంద్, అర్జున్ పాల్గొన్నారు.

## చదువుతో పాటు క్రీడల్లో రాణించాలి

ఇంద్రవెల్లి, ప్రభాతవార్త:



చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని జడ్పీటీసీ సభ్యురాలు అర్కా పుష్పలత అన్నారు. మంగళ వారం మండల కేంద్రంలోని ఆదివాసీ గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాలలో కమిషనర్ గిరిజన సంక్షేమ శాఖ హైదరాబాద్ ద్వారా అందించిన స్కౌట్ అండ్ గైడ్స్ దుస్తులను స్కౌట్ అండ్ గైడ్ జిల్లా ఇన్‌చార్జి అధికారి యాదవ్‌రావుతో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ విద్యార్థులు ఆటలపోటీల్లో పాల్గొనడం వల్ల ఉల్లాసం, ఉత్సాహం లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కౌట్ అండ్ గైడ్ జిల్లా ఇన్‌చార్జి అధికారి యాదవ్‌రావు, ప్రధానోపాధ్యాయుడు కాత్లే గంగారాం, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అందరిలో స్ఫూర్తిని నింపే వ్యక్తి సావిత్రీబాయి పూలే


ఉట్నూర్, ప్రభాతవార్త:



ఉట్నూర్ ఎంపీడీఓ కార్యాలయ సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ పంద్ర జైవంత్ రావు, ఎంపీటీసీలు , సర్పంచులు కళావతి, బందు టీచర్ విజయ్‌కుమార్, ఇందిరా అనిత, చంద్రకళ, పార్వతి, రేణుక, ప్రవీణ్ టీచర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలలో మాదిగల ప్రాధాన్యత పెంచాలి


ఆదిలాబాద్, ప్రభాతవార్త:



సంక్షేమ పథకాలలో మాదిగల ప్రాధాన్యతను పెంచాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ ఆరెల్లి మల్లేష్ మాదిగ అన్నారు. మంగళవారం ఎమ్మెల్యే రాథోడ్ బాపురావును జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడారు. ప్రభుత్వపరంగా ప్రవేశ పెడుతున్న సంక్షేమ పథకాలైన దళితబస్తీ, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, ఎస్సీ కార్పొరేషన్ రుణాలు, దళిత బంధు, గ్రామ మండల కేంద్రంలో సంక్షేమ స్థలాలు, భవనాలు కేటాయించాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల ఇన్‌చార్జిలు, మండల అధ్యక్షులు పాలేప గణేష్ మాదిగ, బరుకుంటి సుభాష్‌మాదిగ, జిల్లా పెల్లి నవీన్ మాదిగ, గజ్జెల అశోక్ మాదిగ, ఉప్పలేటి శ్రీను, ఆడిగెం సునీల్, ఆరెపల్లి రాజేశ్, స్వామి, సింగారపు స్వామి, గాసికంటి మోహన్, సుంకె అనిల్ మాదిగ, పసుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రీబాయి పూలే జయంతి

నేరడిగొండ, ప్రభాతవార్త:



మండలం లోని రాజుర గ్రామంలో సావిత్రి బాయి పూలే జయంతిని ఎంతో ఘనంగా జరుపు కున్నారు. ఈకార్య క్రమానికి ముఖ్య అతిథిగా జడ్పీటీసీ అనిల్ జాదవ్, హాజరై పూలే చిత్రపటానికి పూలు చేసి ప్రారంభి ంచారు. ఈకార్యక్రమంలో రాజుల సర్పంచ్ వసంత్, మాలీ సంఘం అభ్యర్థులు గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సమయపాలన పాటించని అంగన్‌వాడీ టీచర్లు

నేరడిగొండ, ప్రభాతవార్త:

మండలంలోని గుత్పాల గ్రామంలో అంగన్‌డీ కేంద్రంలో మొత్తం అంగడి అంగడిగా మారిపోయింది. అంగన్‌వాడీ టీచర్లు సమయపాలన పాటించడం లేదు. ఉదయం 10గంటలకు అంగన్‌వాడీ కేంద్రానికి వస్తారు. తంబు పెట్టడానికి వస్తారు. కానీ సమయ పాలన పాటించి పిల్లలకు ఎటువంటి చదువు చెప్పడం లేదని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. పిల్లలకు పౌష్టికాహారాన్ని గాని అందించడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. ఆ కేంద్రంలోని పిల్లల సంఖ్య నలుగురు, ఐదుగురు మాత్రమే ఉంటారు. ఎందుకు కంటే టీచర్ నిర్లక్ష్యం వల్ల అంగన్‌వాడీ నిర్వహణ కొనసాగుతుందని గ్రామస్తులు తెలిపారు. మరి అధికారులు ఏం చేస్తున్నట్లు అని ప్రశ్నించారు. ఉన్నత అధికారులు చూసి చూడనట్లుగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు దృష్టి సారించి అంగన్‌వాడీ నిర్వహణ సక్రమంగా నిర్వహించే చాలా చూడాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# రేంజర్ల రాజేష్‌పై భగ్గుమన్న బాసర గ్రామస్థులు

ముధోల్, ప్రభాతవార్త :

నిర్మల్ జిల్లాలోని బాసర సరస్వతీ అమ్మవారిపై రేంజర్ల రాజేష్ చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా బాసర సరస్వతి అమ్మవారి ఆలయ ప్రధాన ద్వారం ముందు ఆలయ అర్చకులు, సిబ్బందితో కలిసి గ్రామస్థులు నిరసన తెలిపారు. వివిధ సంఘాల ఆధ్వర్యంలో పార్టీలకు అతీతంగా స్థానిక శివాజీచౌక్ వద్ద దాదాపు రెండుగంటల పాటు నిరసనలు తెలిపారు. దీంతో వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. జిల్లా కలెక్టర్, ఎస్పీ వచ్చే వరకు ధర్నా కొనసాగిస్తామంటూ గ్రామస్థులు రోడ్డుపై బైఠాయించారు. మండలంలోని దుకాణదారులు, వ్యాపార సంఘాలు, పాఠశాలలు స్వచ్ఛందంగా బంద్‌ను పాటించి నిరసన తెలిపారు. ప్రధాన రహదారిపై



మూడు కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ట్రాఫిక్‌కు అంతరాయం చేస్తే కేసు నమోదుచేస్తామని, లా అండ్ ఆర్డర్‌కు సహకరించాలని గ్రామస్థులకు ముధోల్ సిఐ వినోద్, ఎస్సై మహేష్ విజ్ఞప్తి చేసినా అక్కడి నుంచి కదలకుండా ధర్నా చేపట్టారు. కలెక్టర్, ఎస్పీ రావాలని పట్టుబట్టారు. రేంజర్ల రాజేష్‌ని 24 గంటల్లో అరెస్ట్‌చేసి పీడీయాక్ట్ నమోదు చేయాలని లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు నిర్వహిస్తామని డిమాండ్ చేశారు. అనంతరం భైంసా నిజామాబాద్ ప్రధాన రహదారిపై రేంజర్ల రాజేష్ దిష్టిబొమ్మ దహనం చేశారు. అనంతరం ముధోల్ సిఐ వినోద్‌రెడ్డి, బాసర ఎస్సై మహేష్ కలిసి రాజేష్ రేంజర్లపై 153, 54 సెక్షన్ల కింద కేసు నమోదు చేస్తున్నట్లు ప్రకటించడంతో నిరసన విరమించారు.

## ఎల్లపెల్లిలో ముదిరాజ్ వీరపాండ్య కట్టబ్రాహ్మణ జయంతి వేడుకలు

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఎల్లపెల్లి గ్రామంలో ముదిరాజ్ మహాసభ నేతల ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు ముదిరాజ్ శ్రీవీరపాండ్య కట్టబ్రాహ్మణ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీవీరపాండ్య కట్టబ్రాహ్మణ విగ్రహానికి పూలమాలలు వేసి ముదిరాజు నేతలు నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎల్లపెల్లి గ్రామ సర్పంచ్ అల్లోల రవీంధర్‌రెడ్డి, మాజీ సర్పంచ్ పిట్ల భీమ్‌రావులు హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్మల్ జిల్లా ముదిరాజ్ యువత విభాగం అధ్యక్షులు పాతర్ల హరీష్ ముదిరాజ్ మాట్లాడుతూ శ్రీవీరపాండ్య కట్టబ్రాహ్మణ జయంతిని ఎల్లపెల్లి గ్రామంలో నిర్వహించడం చాలా గొప్పవిషయమన్నారు. ఆయన దేశంకోసం చేసిన ధైర్య సాహసాలను కొనియాడారు. శ్రీవీరపాండ్య కట్టబ్రాహ్మణ చరిత్రను ముదిరాజులు ఎప్పుడు మరువవద్దని అన్నారు. ముదిరాజుల హక్కుల సాధన కోసం ప్రతీఒక్కరు పోరాటంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిట్ల అనిల్, బోండ్ల రమేష్, పిట్ల భీంరావు, రామన్ గణేష్, పిట్లఅక్షయ్, పిట్ల నడిపి నర్సయ్య, గ్రామ సభ్యులు పాల్గొన్నారు.

## కంటి వెలుగును విజయవంతం చేయాలి

### - రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న మంత్రి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రజలకు కంటి సమస్యలను దూరం చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు జనవరి 18 నుంచి రెండో దఫా కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజు బూర్గుల రామకృష్ణరావు భవన్ నుంచి ఆర్థిక, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీష్‌రావు అధ్యక్షతన నిర్వహించిన కంటి వెలుగు–2 రాష్ట్రస్థాయి వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి ఇంద్రకరణ్‌రెడ్డి నిర్మల్ కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ కార్యక్రమంలో అందరూ ప్రజాప్రతినిధులు భాగస్వామ్యంతో ముందుకు వెళ్లాలని కోరారు. ఎంపీ, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ సహా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులందరూ ఇందులో భాగస్వామ్యం కావాలన్నారు. ప్రజలకు ఎంతో మేలు చేసే ఈ కార్యక్రమంలో అన్నివిభాగాల్లో అధికారులు ఉత్సాహంగా పాల్గొనాలని, ఎక్కడా నిర్లక్ష్యం వహించకూడదని, సీరియస్‌గా తీసుకుని పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో జడ్పి చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కలెక్టర్ ముషారఫ్ ఫారూఖీ అలీ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

ముధోల్, ప్రభాతవార్త :



జీవితంపై విరక్తి చెంది ఒకరు ఆత్మహత్య చేసుకున్న సంఘటన ముధోల్ మండల కేంద్రంలో జరిగింది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం మండల కేంద్రంలోని కోలీగల్లికి చెందిన భర్మోల్ల గణేష్(19) తాగుడికి బానిసయ్యాడని, సోమవారం సాయంత్రం పొలానికి వెళ్తున్నానని ఇంట్లో చెప్పి తిరిగి రాలేదు. మంగళవారం ఉదయం మృతుడి సోదరుడు యోగేష్ పొలానికి వెళ్లి చూడగా చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసుకుని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

## చికిత్స పొందుతూ ఒకరి మృతి

ముధోల్, ప్రభాతవార్త :



ఇష్టంలేని పెళ్లి చేశారంటూ ఆత్మహత్యకు పాల్పడిన ఓ మహిళ చికిత్స పొందుతూ మృతిచెందింది. ఎస్సై తిరుపతి తెలిపిన వివరాల ప్రకారం హిప్నెల్లి గ్రామానికి చెందిన శివలీల(రాజశ్రీ)(19) కి విఠోలి గ్రామానికి చెందిన సింగ్నేవార్ సాయినాథ్‌తో ఐదు నెలల క్రితమే వివాహమైంది. అయితే తనకు ఇష్టంలేని పెళ్లి చేశారంటూ మనస్థాపం చెంది గత నెల 31న పురుగులమందు తాగి ఆత్మహత్య యత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు నిజామాబాద్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతిచెందింది. మృతురాలి తండ్రి ఫిర్యాదుమేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## మహిళలకు చదువు సావిత్రిబాయిపూలేతోనే సాధ్యమైంది

నిర్మల్, ప్రభాతవార్త :



మహిళలు చదువుకోవడానికి ముఖ్య కారణం సావిత్రిబాయి పూలేనేనని బీసీ సంక్షేమ సంఘం గౌరవ అధ్యక్షులు డా. ఉప్పు కృష్ణంరాజు అన్నారు. మంగళవారం రోజు నిర్మల్ జిల్లా కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఎంబడి చంద్రశేఖర్, సభ్యులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ కృష్ణంరాజు మాట్లాడుతూ మాట్లాడుతూ భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని, మహిళల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి ఎనలేనిదని పేర్కొన్నారు. ప్రస్తుతం మహిళలు చదువుకుంటున్నారంటే దానికి కారణం సావిత్రిబాయి పూలేనని అన్నారు. ఈకార్యక్రమంలో బీసీ సంఘం సభ్యులు పాతర్ల హరీష్ ముదిరాజ్, తదితరులు పాల్గొన్నారు.

# నిర్మల్ వార్త

## తిర్యానిలో ఘనంగా సావిత్రిబాయి పులే జయంతి

తిర్యాని,ప్రభాతవార్త;




తిర్యాని మండలకేంద్రంలోని స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం సావిత్రిబాయి పులే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా సావిత్రిబాయి పులే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు సెద్మకి రాము మాట్లాడుతూ సావిత్రిబాయి పులే గొప్ప సంఘ సంస్కర్త అని భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలన్నారు. అణగారిన వర్గాల బాలికల కోసం, సామాజిక దురాచారాలను రూపుమాపడం కోసం ఆమే చేసిన కృషిని విద్యార్థులకు వివరించారు. సావిత్రిబాయి పులేను ఆదర్శంగా తీసుకుని విద్యార్థులు సామాజిక సేవకు, దేశాభివృద్ధికి పాటుపడాలని ఆయన కోరారు. అలాగే పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులైన మంజూల, బేబిరాణిలను ఈ సందర్బంగా ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యా యులు అమరేందర్ రెడ్డి, శ్రీనివాస్, శ్రీధర్, నాగేష్, నటరాజ్, విద్యార్థులు, తదితరులు పాల్గోన్నారు.

## బాసర సరస్వతి అమ్మవారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రాజేష్‌పై పీడియాక్ట్ కేసుపెట్టాలి

### - బీజేపీ ఆధ్వర్యంలో భైంసా పోలీస్‌స్టేషన్‌లో వినతి

నిర్మల్ జిల్లా ప్రతినిధి, ప్రభాతవార్త :



భారతదేశంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన బాసర శ్రీ జ్ఞానసరస్వతి అమ్మవారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేంజర్ల రాజేష్‌పై తక్షణమే పీడియాక్ట్ కేసు నమోదు చేయాలని భారతీయ జనతాపార్టీ నిర్మల్ జిల్లా ఉపాధ్యక్షులు తాలోడ్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం రోజు బీజేపీ ఆధ్వర్యంలో భైంసా పోలీస్‌స్టేషన్‌లో రేంజర్ల రాజేష్‌పై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా తాలోడ్ శ్రీనివాస్ మాట్లాడుతూ సరస్వతి అమ్మవారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేంజర్ల రాజేష్‌ను వెంటనే పట్టుకుని కఠినంగా శిక్షించాలని అన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అన్నారు. హిందువులని చెప్పుకునే వీరు గతంలో భైరి నరేష్ అనే నాస్తికుడు అయ్యప్ప స్వామి, ఇతర దేవుళ్లపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఏ ఒక్క బిఆర్ఎస్ నాయకుడు ఖండించలేదన్నారు. రేంజర్ల రాజేష్ సరస్వతి అమ్మవారిపై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు మీకు హిందూ సమాజంపై చిత్తశుద్ధి ఉంటే తక్షణమే రాజేష్‌పై పీడియాక్ట్ కేసుపెట్టి అరెస్ట్‌చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ పటేల్, పట్టణ కౌన్సిలర్ రావుల సువర్ణ పోశెట్టి, వేణుసేట్, సంపత్ పటేల్, నాగనాథ్, నారాయణ, దిలీప్ పటేల్, తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

కుమ్రంభీం ఆసిఫాబాద్ వార్త

## కన్నుల పండువగా శ్రీ లక్ష్మినారాయణుల కళ్యాణం

### ... ముగిసిన ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు

కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త :

ముక్కోటి ఏకాదశి సందర్భంగా కాగజ్‌నగర్ పట్టణంలోని సర్‌సిల్క్ శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో శ్రీ లక్ష్మినారాయణుల కళ్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయ ప్రధాన అర్చకులు పూసాల మహేశ్వర శాస్త్రి బృందంచే శ్రీ లక్ష్మినారాయణుల కళ్యాణ హోత్సవాన్ని నిర్వహించారు. కళ్యాణ మహోత్సవంలో సిర్పూర్ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప సతీమణి రమాదేవి దంపతులు పాల్గొని స్వామి వారి కళ్యాణానికి పట్టు వస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. అదేవిధంగా జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ముక్కోటి ఏకాదశి మహోత్సవాల్లో భాగంగా మంగళవారం ఉదయం స్వామివారికి పూజ, హారతి, మధ్యాహ్నం ద్వాదశి భోజన ప్రసాద వివరణ, సాయంత్రం 108 రకాల ప్రత్యేక ప్రసాదాల నివేదన, గరుడ వాహనంపై స్వామివారి ఊరేగింపు, అనంతరం ఊయల సేవ శ్రీ చక్రస్నానము, పవలింపు సేవ నిర్వహించారు. రాత్రి చిన్నారులచే నృత్య ప్రదర్శన అనంతరం బహుమతులు ప్రధానం చేశారు. శ్రీలక్ష్మి నారాయణ కోలాట బృందం చేసే మురళికోలాటం ప్రదర్శన పలువురికి ఆకట్టుకుంది. ముక్కోటి ఏకాదశి సందర్భంగా మూడు రోజుల పాటు శ్రీ లక్ష్మినారాయణ స్వామి దేవాలయంలో నిర్వహించిన కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు హాజరు కాగా ఆలయ కమిటి ఆధ్వర్యంలో అన్ని సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటి అధ్యక్షులు కట్టా ప్రసాద్‌రావు, ప్రధాన కార్యదర్శి డివివి సత్యనారాయణ, కోశాధికారి దొమ్మేటి రాంబాబు, కమిటి సభ్యులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## సావిత్రిబాయి పూలే 192వ జయంతి

వాంకిడి,(ప్రభాతవార్త :

వాంకిడి మండలంలోని మాలి సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు వాడై బాబురావు అధ్యక్షతన సావిత్రిబాయి పూలే 192వ జయంతిని నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో ఇంటిలోనే చదువుకుని విద్యావంతులు అయ్యారు. కులమత బేధాలకు అతీతంగా సమాజం మార్పుకోసం ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని అన్నారు. కుల వ్యవస్థను, పితృ స్వామ్యానికి వ్యతిరేకంగా , శూద్రుల అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాటం చేయడం తమ సమాజిక బాధ్యతగా అనుకున్నారని అన్నారు. స్త్రీ విద్యాభివృద్ధికి కృషిచేసిన తొలితరం మహిళ ఉద్యమకారిణి మన సావిత్రి బాయిపూలే అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ముండే విమలబాయి, మాలీ సంక్షేమ సంఘం ఉపాధ్యాక్షులు నారాయణ, ఆరె సంఘం జిల్లా అధ్యక్షులు బొట్టుపల్లి జయరాం, డివిజన్ అధ్యక్షులు మెంజాగి, బీఆర్ఎస్ యువ నాయకులు దీపక్ ముండే, యూత్ మండల అధ్యక్షుడు అశోక్, కోశాధికారి బేండరే కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



## గుండి వాగు వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలి

### ... జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :

జిల్లాలోని గుండి వాగుపై నిర్మిస్తున్న వంతెన నిర్మాణ పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం ఆసిఫాబాద్ మండలం గుండి వాగుపై నిర్మిస్తున్న వంతెనను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. వంతెన సంబంధిత పిల్లర్లను పెంచి నిర్మించనున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకురాగా ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభం అయ్యేలోపు వంతెన నిర్మాణ పనులను పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురాగా ఈ సంవత్సరం వర్షాకాలం ప్రారంభం అయ్యేలోగా వంతెన నిర్మాణ పనులను పూర్తి వినియోగంలోకి తీసుకువచ్చే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఈఈ, డీఈ, మార్కెట్ కమిటి చైర్మన్ మల్లేష్, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్ల మధ్య ఈవిఎం యంత్రాలు

ఆసిఫాబాద్‌రూరల్,(ప్రభాతవార్త :


జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదాములో కట్టుదిట్టమైన ఏర్పాట్ల మధ్య ఈవీఎం యంత్రాయలను భద్రపరచడం జరిగిందని జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్ర కేంద్రంలోని ఈవిఎం గోదామును జిల్లా అదనపు కలెక్టర్ రాజేశం, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వర్‌లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హైదరాబాద్ ఈసీఎల్ నుండి వచ్చిన 1057 బ్యాలెటింగ్ యూనిట్లు 825 కంట్రోల్ యూనిట్లను స్కాన్ చేసి రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించి భద్రపరచడం జరిగిందని తెలిపారు. ఈవిఎం యంత్రాల భద్రత విషయంలో సంబంధిత శాఖ అధికారులు పకడ్బందీ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాంమోహన్‌రావు, డీటిలు జితేందర్, పోచయ్య, రవీందర్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## మాలీలు హక్కుల కోసం ఐక్యంగా పోడాలి

### ... రాష్ట్ర అధ్యక్షుడు శ్యామ్‌రావు

బెజ్జూర్,(ప్రభాతవార్త : బెజ్జూర్ మండల కేంద్రంలో మంగళవారం మాలీ కులస్థులు సావిత్రిబాయి పూలే 192వ జయంతి సందర్భంగా మహార్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహం నుండి ప్రధాన వీధుల గుండా నిర్వహించిన ర్యాలీకి మండలంలోని వివిధ గ్రామాల నుండి మాలీ కులస్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు లెండుగురె శ్యామ్‌రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆదె వసంత్‌రావు జెండావిష్కరణ చేసి జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. మాలీ కువస్తులను ఎస్టీ జాబితాలో చేర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం సర్వే నిర్వహించి కేంద్ర ప్రభుత్వానికి పంపించి ఎస్టీ హోదా వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఐకమత్యంతోనే పోరాడి హక్కులు సాధించుకోవాలని, రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా అన్ని రంగాల్లో రాణించాలంటే విద్యతోనే సాధ్యమని ప్రతీ ఒక్కరు సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని విద్యావంతులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాలీ సంక్షేమ సంఘం నాయకులు నారాయణ, వసంత్, హనుమంత్, శంకర్, రామకృష్ణ, గంగారాం, అశోక్, బాబురావు, గోపాల్, సాయిబాబా, శ్రీనివాస్, అంజి, శ్రీధర్, విలాస్, తిరుపతి, నారాయణ, పోచన్న, చిలుకయ్య, మొండి, రమేష్, పాల్గొన్నారు.



## పోడు రైతులను మోసం చేసేందుకే సర్వేలు

దహెగాం,(ప్రభాతవార్త :

ప్రభుత్వం పోడు రైతులను మోసం చేసేందుకే సర్వేల పేరిట కాలయాపన చేస్తుందని గతంలో చేసిన సర్వేల ఆధారంగా మొదటి విడత హక్కు పత్రాలను పంపిణీ చేయాలని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్



ప్రవీణ్‌కుమార్ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎరువుల ధరలను భారీగా పెంచుతుందని అన్నారు. బహుజన రాజ్యాధికార యాత్ర రెండో విడతలో భాగంగా మంగళవారం దహెగాం, మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో పర్యటించారు. సిర్పూర్ నియోజక వర్గంలో పోడు రైతుల సమస్య తీవ్రంగా ఉందన్నారు. నిరుపేదలు ఎల్లుగా పోడు సాగు చేసుకున్నప్పటికి ఆ పథకం అమలు చేయడం లేదన్నారు. అవినీతి, అక్రమాలపై ప్రశ్నించడంతో పాటు ప్రజా సమస్యలు కన్నీళ్ల తీర్చేందుకు రెండో యాత్రను ప్రారంభించినట్లు చెప్పారు. బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి సిడం గణపతి, బీఎస్పీ పార్టీ నాయకులు అర్షద్ హుస్సేన్ తిరుపతి, గౌతమ్, పాల్గొన్నారు.

## ఆరెకుల సంక్షేమ సంఘం కమిటి ఎన్నిక

బెజ్జూర్,(ప్రభాతవార్త :

బెజ్జూర్ మండలంలోని తలాయి గ్రామంలో మంగళవారం తిక్కపల్లి, తలాయి గ్రామస్తులందరూ కలిసి ఆరెకుల సంక్షేమ సంఘం, యువజన



సంగం కమిటీలను ఏర్పాటు చేసుకున్నారు. ఆరెకుల సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా లంగారి భూపతి, యువజన సంఘం అధ్యక్షుడిగా లంగారి సమ్మయ్యలను ఏగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కుల సంక్షేమం కోసం కట్టుబడి ఉండి ఐక్యంగా పోరాడి హక్కులను సాధించుకోవాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బుజాడి సత్తయ్య, కోశాధికారి పొట్టే విలాస్, మండల ముఖ్య సలహాదారు లంగారి శ్రీనివాస్, పాపన్‌పేట్ గ్రామ కమిటి అధ్యక్షుడు దందెర మాన్కయ్య, యూత్ అధ్యక్షుడు సప్తగిరి, విలాస్, తిరుపతి, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## పత్తి పంటను పరిశీలించి మండల వ్యవసాయాధికారి

కాగజ్‌నగర్‌రూరల్,(ప్రభాతవార్త :

కాగజ్‌నగర్ మండలంలోని మోసం, సీతానగర్ గ్రామంలో రైతులు యాసంగిలో ప్రయోగాత్మకంగా సాగుచేసిన పత్తి పంటను మంగళవారం కాగజ్‌నగర్ మండల వ్యవసాయాధికారి రామకృష్ణ సందర్శించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ వానాకాలంలో అధిక సాంద్రత పత్తిలో పత్తి పంట సాగుచేసిన రైతులకు మంచి దిగుబడి వచ్చాయని అన్నారు. అదే విధంగా ప్రభుత్వం సబ్సిడిపై అందిస్తున్న ఆయిల్‌పామ్ తోటలపై మొగ్గు చూపాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ శైలేష్, రైతులు చౌదరి శంకర్, దేవాజి, మల్లేష్ పాల్గొన్నారు.

# జ్ఞాన సరస్వతి అమ్మవారిపై వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన రేంజర్ల రాజేష్

- స్వచ్ఛందంగా బందును పాటిస్తున్న అన్ని వర్గాల ప్రజలు
- వెంటనే అరెస్ట్ చేయాలని, పీడీ యాక్ట్ లు పెట్టాలని ఆలయ పూజారుల నిరసన
- గ్రామస్థులతో కలిసి అఖిల పక్షాల రాస్తారోకోలు
- నిర్మానుష్యంగా మారిన బాసర క్షేత్రం గ్రామం

ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :

మొన్న జరిగిన అయ్యప్ప సంఘటన మరువక ముందే మరొక సంఘటనకు తెరలేపిన ఒక వర్గానికి చెందినటువంటి రేంజర్ల నరేష్, హిందూ దేవతలను అవమానపరిచే విధంగా మాట్లాడడం, బాసర అమ్మవారిని యావత్ హిందూ సమాజాన్ని కించపరిచే విధంగా మాట్లాడి ప్రజల ఆగ్రహానికి గురయ్యాడు. జ్ఞాన సరస్వతి అమ్మవారుగా పిలవబడే బాసర సరస్వతి దేవిని, హిందూ మతాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన వ్యక్తిని వెంటనే అరెస్ట్ చేసి పీడీ యాక్ట్ లు పెట్టాలని ఆలయ పూజారులు, గ్రామ ప్రజలు, అఖిలపక్ష నాయకులు రోడ్లపై బైఠాయించి రాస్తారోకోలు నిర్వహించారు అన్ని వర్గాల వారు స్వచ్ఛందంగా బందును పాటించి మద్దతును తెలిపారు. బాసర రోడ్లన్ని నిర్మానుష్యంగా మారాయి. పోలీసులు వచ్చి రాజేష్ ను అరెస్ట్ చేసి కేసు పెడతామని హామీ ఇవ్వడంతోటి నిరసన కార్యక్రమాలను విరమించారు. రాజేష్ ను అరెస్ట్ చేయని పక్షంలో ఆందోళనలు తీవ్రతరం చేస్తామని ఆలయ పూజారులు, అఖిలపక్షాల నాయకులు, గ్రామస్థులు అక్కడి నుండి వెళ్ళడం జరిగింది. ఇలా ఒక మతాన్ని కించపరిచే విధంగా మాట్లాడడం అలవాటైపోయిందని ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని, పరమత సహనాన్ని పాటించాలని, భిన్నత్వంలో ఏకత్వంగా ఉన్న భారతీయ సాంస్కృతి, సాంప్రదాయాలను అన్య మతస్థులు గౌరవించాలని, అప్పుడే సహృద్భావ వాతావరణం నెలకొంటుందని రాష్ట్ర ప్రజలందరూ, మన ఔన్నత్యాన్ని కాపాడే విధంగా ప్రవర్తించాలని పలు ధార్మిక సంఘాల నాయకులు ఆశిస్తున్నారు.






## డిఎన్ఏ నివేధికతో వారం రోజుల ఉత్కంఠకు తెర

- తల్లులకు దగ్గరైన శిశువులు

ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :

గతం వారం రోజులుగా జరుగుతున్న ఉత్కంఠకు తెరపడింది. జిల్లా ఆస్పత్రిలో శిశువుల తారుమారుపై సస్పెన్స్ వీడింది. మంగళవారం రోజున డిఎన్ఏ నివేధికతో ఉన్న సీల్డ్ కవర్స్ డిసిపి ఆఫీసులో తెరిచారు. ఆ నివేధికలో జన్మించిన బాబు ఆసిఫాబాద్ కు చెందిన పావని బిడ్డగా నిర్ధారించారు. అలాగే పాప కోటపల్లి మండలం రొయ్యలపల్లికి చెందిన మమత బిడ్డగా గుర్తించారు. అనంతరం ఇద్దరు శిశువుల తల్లిదండ్రులకు డిసిపి అఖిల్ మహాజన్ కౌన్సిలింగ్ నిర్వహించారు. డిసెంబర్ నెల 27న జిల్లా ఆస్పత్రిలో సిబ్బంది నిర్లక్ష్యం వల్ల శిశువులు తారుమారయ్యారు. పుట్టిన బాబు మావాడు అంటే మా వాడని రెండు కుటుంబాలు పట్టుబట్టాయి. నిజాన్ని తేల్చేందుకు అధికారులు డిఎన్ఏ టెస్ట్ నిర్వహించారు. తన బాబును తనకి అప్పగించడంతో పావని హర్షం వ్యక్తం చేసింది.





## జనవరి 4న జిల్లా స్థాయి యువజన ఉత్సవ పోటీలు

## జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి. శ్రీకాంత్‌రెడ్డి

ఉమ్మడి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :

డైరెక్టర్ ఆఫ్ యూత్ సర్వీసెస్ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా కేంద్రంలోని మైనారిటీ ఫంక్షన్ హాల్ లో జిల్లా స్థాయి యువజన ఉత్సవ పోటీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి బి. శ్రీకాంత్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. జనవరి 4న ఉదయం 10 గం॥ల నుండి జానపద నృత్యం గ్రూప్, జానపద సంగీతం గ్రూప్ అంశాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని, ఆసక్తి గల కళాకారుల వయస్సు 15-29 సంవత్సరాల మధ్య ఉండాలని కలర్ ఫోటో, పుట్టిన తేదీ తెలుపు సర్టిఫికేట్ ప్రతి ఆధార్ కార్డుతో పోటీలు జరుగు రోజున తమ వివరాలు రిజిస్ట్రేషన్ చేసుకొని పోటీలలో పాల్గొనాలని పోటీలలో ప్రథమ బహుమతి గెలుపొందిన వారు జనవరి 2023 రెండవ వారంలో జరుగు రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని, ఈ పోటీలలో ప్రథమ బహుమతి పొందిన వారు జనవరి 12 నుండి 16వ తేదీ వరకు జరిగే జాతీయ యువ ఉత్సవాల పోటీలలో విధిగా పాల్గొనవలసి ఉంటుందని తెలిపారు. గరిష్టంగా 20 మంది, 15 ని॥ల పాటు మించకుండా నిర్వహించాలని తెలిపారు. జానపద గీతాలలో 10 మంది, 7 ని॥ల పాటు ప్రదర్శన నిర్వహించాలని తెలిపారు. కావలసిన వాయిద్యాలు సమకూర్చుకోవాలని తెలిపారు. కబడ్డీ పోటీలకు జిల్లా స్థాయిలో సెలక్షన్ ట్రయిల్స్ నిర్వహించి ఇద్దరు మగవారిని, ఇద్దరు ఆడవారిని రాష్ట్ర స్థాయికి పంపించడం జరుగుతుందని తెలిపారు.

## దొంగతనానికి పాల్పడిన నిందుతున్ని పట్టుకున్న పోలీసులు

జన్నారం, ప్రభాతవార్త :

జన్నారం పోలీస్‌స్టేషన్ పరిధిలో దొంగతనాలకు పాల్పడుతున్న షేక్ మహమ్మద్ ను పట్టుకున్నట్లు జన్నారం ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపారు. జన్నారంలో ప్రైవేట్ వెహికిల్ డ్రైవర్‌గా పనిచేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కానీ జల్సాలకు అలవాటు పడిన షేక్ మహమ్మద్ డ్రైవర్‌గా వచ్చే జీతం సరిపోకపోవడంతో దొంగతనాలకు పాల్పడితే తొందరగా డబ్బులు సంపాదించవచ్చు అని గత నెల 14న మండల కేంద్రంలోని శ్రీలంక కాలనీలో లక్ష్మీ నారాయణ ఇంట్లో ఎవరూ లేరని సంగతి తెలుసుకొని దొంగతనానికి పాల్పడి లక్ష రూపాయల నగదు, సుమారు నాలుగు తులాల నల్లపూసల గొలుసు, ఒక టచ్ ఫోన్ దొంగిలించినట్లు తెలిపారు. దొంగిలించిన లక్ష రూపాయల నగదు జల్సాలకు ఖర్చు కావడంతో బంగారు గొలుసును అమ్మడం కోసం కవ్వాల్ పాయింట్ వద్ద అటూ ఇటూ తిరుగుతున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు హుటాహుటిన సిబ్బందితో కలిసి కవ్వాల్ పాయింట్ వద్ద నిందుతున్ని పట్టుకున్నట్లు జన్నారం ఎస్ఐ పోచంపల్లి సతీష్ తెలిపారు. తదుపరి చర్యల నిమిత్తం నిందుతున్ని కోర్టులో హాజరు పరిచినట్లు తెలిపారు.



## సావిత్రిబాయి పూలేకు నివాళులు

పెంబి,ప్రభాతవార్త :

భారతదేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతిని మండల కేంద్రంలోని వివేకానంద ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని మహిళా ఉపాధ్యాయులు శ్రీలత, సౌజన్య,శిరీష, సుజాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ పుప్పాల మల్లేష్, ఉపాధ్యాయులు కైలాస్, వినోద్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# మంచిర్యాల వార్త

## గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 4న జిల్లా స్థాయి మ్యాథ్స్, సైన్స్ ఎగ్జిబిషన్

- జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ

మంచిర్యాల, ప్రభాతవార్త :

గిరిజన సంక్షేమశాఖ ఆధ్వర్యంలో ఈ నెల 4న జిల్లా స్థాయి మ్యాథ్స్, సైన్స్ ఎగ్జిబిషన్ 2023 నిర్వహించడం జరుగుతుందని జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి నీలిమ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 4న ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రంలోని సాయికుంటలో గల ప్రభుత్వ ఆశ్రమ ఉన్నత పాఠశాల (బాలికల) మైదానంలో నిర్వహించడం జరుగుతుందని ఈ కార్యక్రమం కొరకు ఉపాధ్యాయులచే 14 కమిటీలను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ ఎగ్జిబిషన్ లో పాల్గొనుచున్న విద్యార్థులకు అన్ని వసతులతో కూడిన పూర్తి స్థాయి సౌకర్యాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

## జనవరి 3ను జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలి

- జిల్లా బిఎస్పీ పార్టీ ఇంచార్జి ఎంబి. సుగుణ

మంచిర్యాల, ప్రభాతవార్త :

మంచిర్యాల జిల్లా కేంద్రం ఐబి చౌరస్తాలో చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. భారతదేశంలో



మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి భాయి పూలే వల్లనే ఈ రోజు మహిళలు స్వేచ్ఛగా చదువుకోగలుగుతున్నారని ఉద్యోగాలు చేయగలుగుతున్నారని, పురుషులకు సమానంగా మహిళలు ఎదుగుతున్నారని, ఇప్పటికైనా బ్రాహ్మణ వాదాన్ని పక్కనపెట్టి చదువుల తల్లి సావిత్రి భాయి పూలే జయంతి రోజైన జనవరి 3వ తేదీన జాతీయ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించాలని బిఎస్పీ మంచిఆర్యల జిల్లా పక్షాన డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జోనల్ మహిళా కన్వీనర్ భవానీ మంచిర్యాల జిల్లా మహిళా కన్వీనర్ బొడ్డు వినోద మరియు తదితరులు పాల్గొనడం జరిగింది.

## ముగిసిన గీతాజ్ఞాన యజ్ఞం

... పాల్గొన్న ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు

కాగజ్‌నగర్,ప్రభాతవార్త : కాగజ్‌నగర్ పట్టణంలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఆర్యవైశ్య కళ్యాణ మంటపములో 71 గీతాజ్ఞాన యజ్ఞము డిసెంబర్ 22న ప్రారంభమయి మంగళవారం ముగిసింది. ఈ ముగింపు కార్యక్రమంలో ఎమ్మెల్యే కోనేరు కోనప్ప దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నిర్వాహకుడు బీలమంతుల ఛత్రపతి దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోనేరు కోనప్ప చేపట్టిన నిత్యాన్నదానం గురించి ఛత్రపతి ప్రత్యేకంగా కొనియాడారు. ఏ దానానికి లేని ప్రత్యేకత అన్నదానానికి ఉందని అన్నదాన సుఖీభవ అని దీవించే కార్యక్రమం అన్నదానం అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కాసం శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్మన్ రాచకొండ గిరీష్‌కుమార్, రైస్‌మిల్ సంఘం అధ్యక్షుడు చిలువేరు సత్యనారాయణ, సంఘం నాయకులు గోపాల్, గజ్జెల సురేష్, ముత్యాల ప్రకాష్, విజయ్, రాజేంద్ర ప్రసాద్, ఆ సంఘం మహిళలు పాల్గొన్నారు.



# తెలంగాణలోని సంక్షేమ ఫలాలు దేశ వ్యాప్తంగా అందాలి

- కేసీఆర్ నాయకత్వం దేశ వ్యాప్తంగా బలపడాలి
- కొండగట్టు అంజన్నను దర్శించుకున్న శాసన సభాపతి పోచారం

**మల్యాల, ప్రభాత వార్త:** తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేరేలా ప్రజా సేవకు అంకితమైన కేసీఆర్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అందిస్తున్న సంక్షేమ ఫలాలను దేశ వ్యాప్తంగా ప్రజలకు అందే విధంగా బలం చేకూరాలని ఆశిస్తున్నట్లు తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి దర్శనానికి రాగా రాష్ట్ర మంత్రి కొప్పుల ఈశ్వర్, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్ కుమార్‌లు ఆయనకు స్వాగతం పలకగా, ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో ఆలయంలో స్వాగతించి శ్రీ స్వామివారి సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... ఎంతో మహిమాన్విత శక్తి గల కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామివారిని దర్శించుకోవడం చాలా అదృష్టమని, స్వామివారిని తలుచుకుంటే అన్ని పనులు నెరవేరుతాయన్న నమ్మకంతో వేలాది మంది కొండగట్టుకు వస్తున్నారని, స్థానిక ఎమ్మెల్యే రవి శంకర్, మంత్రి ఈశ్వర్ ఆధ్వర్యంలో కొండగట్టుకు ఇప్పటికే 23 కోట్లతో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ఎంతో శక్తి గల ఆంజనేయ స్వామి వారిని నమ్ముకుంటే అన్ని విజయాలే జరుగుతాయని, ప్రజల కోసం ప్రజా సేవకుడిగా పనిచేస్తున్న సిఎం కేసీఆర్ కు రాష్ట్రంలో సుపరిపాలన అందించడంతో పాటుగా రాష్ట్ర ప్రజలు సుఖశాంతులతో చల్లగా ఉండాలని, అలాగే తెలంగాణ రాష్ట్రంలో అమలు పరుస్తున్న సంక్షేమ ఫలాలు దేశ





వ్యాప్తంగా ప్రజలకు విస్తరించాలని, ఇందుకు కేసీఆర్‌కి ప్రజా బలంతో పాటు శ్రీ స్వామివారి ఆశీస్సులు చేకూరాలని, కేసీఆర్‌కు దేవుడి అనుగ్రహం ఉంది కాబట్టి దేశంలో సైతం మార్పునకు శ్రీకారం చుట్టాలని, సంక్షేమ ఫలాలు దేశవ్యాప్తంగా అందాలని శ్రీ స్వామి వారిని కోరుకున్నట్లు ఆయన తెలిపారు. గత పాలకులు విస్మరించిన ఆలయాలను పునరుద్ధరించడమే ధ్యేయంగా దైవ సేవకుడైన కేసీఆర్ రాష్ట్రంలోని అన్ని దేవాలయాలను అభివృద్ధిపరిచేందుకు కంకణం కట్టుకున్నారని అన్నారు. 1213 కోట్లతో యాదాద్రి అభివృద్ధి పరచడంతో పాటు తెలంగాణలోని అన్ని దేవాలయాలను కూడా అభివృద్ధి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అందులో భాగంగానే కొండగట్టు ఆలయ అభివృద్ధికి సీఎం వరాలు ప్రకటించారని, ఆంజనేయ స్వామి గుడి లేని ఊరు ఉండదని, అలాంటి స్వామివారి కొండగట్టు ఆలయాన్ని భక్తులకు అన్ని సౌకర్యాలతో అభివృద్ధి చేస్తామని ఆయన అన్నారు.

**ఆలయంలో స్పీకర్‌కు ఘన సన్మానం..:** శ్రీనివాస్ రెడ్డి కొండగట్టు వచ్చి సోమవారం దర్శించుకున్న అనంతరం అర్చకులు స్వామివారి చిత్రపటాన్ని అందించి తీర్థప్రసాదాలతో పాటు ఆశీర్వాదాన్ని అందించారు.

**స్పీకర్‌కు గౌరవ వందనం..:** శాసన సభాపతి పోచారం శ్రీనివాస్ రెడ్డి రాక సందర్భంగా కొండగట్టులో ఆయనకు పోలీసులు గౌరవ వందనాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రవి, ఆర్‌డివో మాధురి, చొప్పదండి ఎమ్మెల్యే రవి శంకర్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, జడ్‌పి చైర్మన్ దావ వసంత, జడ్‌పిటిసి రామ్ మోహన్ రావు, మల్యాల మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు మిట్టపల్లి సుదర్శన్, కొండగట్టు ఆలయ ట్రస్ట్ చైర్మన్ మారుతి, ఈవో వెంకటేష్, ముత్యంపేట సర్పంచ్ బద్ధం తిరుపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తపస్ (టిపియుఎస్) క్యాలెండర్‌ను ఆవిష్కరించిన బండి సంజయ్



**సిరిసిల్ల బ్యూరో, జనవరి 03, ప్రభాతవార్త:** తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (టిపియుఎస్) రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ నూతన సంవత్సర క్యాలెండర్‌ను బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ ఎంపి బండి సంజయ్ కుమార్ ఆవిష్కరించారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ తపస్ ఉపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సమస్యలపై పోరాటం చేయడంతో పాటు పిల్లలో దేశభక్తి, క్రమశిక్షణ పెంపొందించడంలో కృషి చేయడం అభినందనీయమన్నారు. ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని, ప్రాథమిక పాఠశాలలో ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుని కేటాయించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల సాధన కోసం కృషి చేస్తానని సంజయ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తపస్ రాజన్న సిరిసిల్ల జిల్లా అద్యక్షులు గనికంటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి లెంకల జయకృష్ణ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి జగన్‌మోహన్, రాష్ట్ర బాద్యులు ఉచ్చిడి పద్మారెడ్డి, బద్దం రవీందర్, ఊరడి రవి, ఎ శ్రీనివాస్, జి రామస్వామి, తిరుపతి, రవికుమార్, రవీందర్, శంకరయ్య, మదుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# మధురానగర్ అభివృద్ధికి సహకరిస్తా

- రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయిన్పల్లి వినోద్‌కుమార్

**ప్రభాతవార్త,గంగాధర:** గంగాధర మండలం మధురానగర్ అభివృద్ధికి సహకరిస్తానని తెలంగాణ రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్ అన్నారు. మండలంలోని అబివృది పనులను పరిశీలించారు. మధురానగర్ చౌరస్తాలో రోడ్డు నిర్మాణపనులను స్థానిక చొప్పదండి శాసనసభ్యులు సుంకె రవిశంకర్‌తో కలిసి వరిశీలించారు. చౌరస్తానుండి నాలుగు వైపులా రోడ్లను విస్తరించి సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. గ్రామాల అభివృద్ధికి తెలంగాణాప్రభుత్వం కట్టుబడి ఉందని అన్నారు. మధురానగర్‌లోని ఆనందగిరి అయ్యప్పస్వామి ఆలయం సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఈకార్యక్రమంలో మండలపరిషత్ అధ్యక్షులు శ్రీరాం మధూకర్, ఆత్మచైర్మన్ తూం మల్లారెడ్డి, నాయకులు మధూసూధన్‌రెడ్డి, గ్రామాల ప్రజాప్రనిధులు పాల్గొన్నారు.



# కంటి వెలుగు ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో విజయవంతం చేయాలి

- రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ఈ నెల 18 నుంచి నిర్వహించే కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రజాప్రతినిధులు, అధికారులు కలిసికట్టుగా నిర్వహించి విజయవంతం చేయాలని రాష్ట్ర వైద్య, ఆరోగ్య, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు తెలిపారు. మంగళవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి జగదీష్ రెడ్డి, రాష్ట్ర పశు సంవర్ధక, మత్స్య, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సిఎస్ సోమేష్ కుమార్, రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమంపై ప్రజాప్రతినిధులు, జిల్లా కలెక్టర్‌లు, సంబంధిత జిల్లా అధికారులతో వీడియో సమావేశం నిర్వహించి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ ప్రజల కంటి సమస్యలు తొలగించేందుకు సిఎం కెసిఆర్ ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు కార్యక్రమం చేపట్టారని, ఇందులో భాగంగా రెండవ విడత కార్యక్రమం ఈ నెల 18 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా కంటి వెలుగు కార్యక్రమాన్ని నిర్వహించనున్నందున షెడ్యూల్ రూపొందించుకొని పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేయాలని, ప్రజాప్రతినిధుల భాగస్వామ్యంతో గ్రామాల్లో, వార్డులలో ప్రజలంతా కంటి వెలుగు శిబిరాలను



సద్వినియోగం చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పెద్దపల్లి కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ, ఎంపీ బోర్లకుంట వెంకటేష్ నేత, పెద్దపల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి, జడ్పి చైర్మన్ పుట్ట మధూకర్, రామగుండం మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్, పెద్దపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ దాసరి మమతా రెడ్డి, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సనల్ ముత్యం సునీత, మంథని మున్సిపల్ చైర్ పర్సన్ పుట్ట శైలజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి ప్రమోద్‌కుమార్, డిఆర్‌డిఓ కె.శ్రీధర్, జడ్పి సిఇఓ శ్రీనివాస్, జిల్లా అధికారులున్నారు.

# పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా బోధన సాగాలి

- జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ



**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:** జిల్లాలో 10వ తరగతి పరీక్షల ఫలితాలలో వంద శాతం ఉత్తీర్ణత సాధించే విధంగా బోధన ఉండాలని, ఆ దిశగా ఉపాధ్యాయులు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.సంగీత సత్యనారాయణ షెడ్యూల్ ప్రకారం పదవ తరగతి విద్యా బోధన, ప్రత్యేక తరగతుల నిర్వహణ అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్ 3 నుంచి 10వ తరగతి పరీక్షలు ఉన్నందున, మెరుగైన ఫలితాలు సాధించేందుకు అందరం సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ప్రతి విద్యార్థి ఫలితాలపై ఉపాధ్యాయులు అవగాహ కలిగి ఉండాలని, గత సంవత్సరం ఫెయిల్ అయిన విద్యార్థులకు సైతం ప్రత్యేక తరగతులు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. సమావేశంలో జిల్లా విద్యా శాఖ అధికారి మాధవి, ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖాధికారులు తదితరులున్నారు.

# చంద్రబాబు నాయుడుకి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన అక్కినపల్లి కాశీనాథ్



**జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :** టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడుకి జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన టిడిపి రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి అక్కినపల్లి కాశీనాథం దంపతులతో కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు అక్కినపల్లి కాశీనాథంతో తెలంగాణలో టిడిపి పరిస్థితి స్థితిగతులు తదితర విషయాలపై అడిగి తెలుసుకున్నారు.

# క్యాలెండర్‌ను ఆవిష్కరించిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే

**సిరిసిల్ల టౌన్, జనవరి 03, ప్రభాతవార్త:** మాస్టర్ మైండ్స్ స్కూల్ క్యాలెండర్‌ను జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఆవిష్కరించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పట్టణంలోని సుబాష్‌నగర్, విద్యానగర్ మాస్టర్ మైండ్స్ స్కూల్స్ రూపొందించిన క్యాలెండర్‌ను ఎస్పీ రాహుల్ హెగ్డే ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ సంగాని రాజు, ప్రిన్సిపాల్ శ్యాం, ఇంచార్జి రమేష్‌లు పాల్గొన్నారు.

